
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 26, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు

# 35 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత

- అక్రమ నిల్వ రవాణా చేస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్
- జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలతో అక్రమార్కుల ఆట కట్టిస్తున్న జిల్లా పోలీసులు

2లో...






# పెరుగుతున్న ఎండలు

- పెరిగిన విద్యుత్ వినియోగం
- శీతల పానియాలకు పెరుగుతున్న గిరాకీ

వివరాలు 2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఫిబ్రవరి మాసంలోనే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే ఏప్రిల్, మే, మాసాలలో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో కొంత మేరకు చలివాతావరణం ఉన్నప్పటికి ఉదయం 8 అవ్వగానే ఎండ తీవ్రత పెరుగుతుంది. ఉబ్బ అదికమవుతుంది. దోమల బెడదకు ఉబ్బ తోడవ్వడంతో విద్యుత్ ఉపశమనం పొందేందుకు ఫ్యాన్‌లు, కూలర్‌లు వినియోగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. ర్త్రాష ప్రభుత్వం జనవరి మాసంలో 22 నుండి 25 వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ... ప్రస్తుతం 33 నుండి 35 డిగ్రీల సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సగటున రెండు నుండి నాలుగైదు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# తలాపున్నే రిజర్వాయర్ ...
# తడవని మత్తడి

- నిష్ప్రయోగంగా నవాబుపేట రిజర్వాయర్
- జాడలేని గోదావరి జలాలు, నెర్రలు బారుతున్న ఆయకట్టు
- గుండాలకు దేవదుల మొండిచెయ్యి
- ఆందోళనలో అన్నదాతలు

**గుండాల,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** బీడు భూములను సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో పాలకులు కోట్లాది రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించినా నేటికి మత్తడి తడవడం లేదు. తలాపునే నవాబ్‌పేట రిజర్వాయర్ ఉన్నప్పటికి ఆయకట్టు రైతులకు సాగునీరు లభించకపోవడంతో చిరుపొట్ట దశకు వచ్చిన పంట చేనులు బీటలు పారి ఎండిపోతున్నాయి. ఆరుగాలం చెమటోడ్చి సేద్యం చేసిన పంటలు కళ్ళెదుటనే నెర్రలు బారి ఎండిపోతుండడంతో తమ పంట పొలాలను ఎలా దక్కించుకోవాలో తెలియక అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు. ప్రధానంగా నవాబుపేట రిజర్వాయర్‌ను 262.5 కోట్లతో రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేస్తే గుండాల మండలంలో 29వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.



2 లో..

# జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మెళాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు.

2లో...

# పెరుగుతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

రాత్రి వేళ ఉష్ణోగ్రతలు కూడా మోతాదులో పెరుగుతుండడంతో కూలర్లు, ఫ్యాన్‌లు విరివిగా వాడుతున్నారు. కొంతకాలంగా మూలన పడ్డ కూలర్‌లు, ఏసీలను వినియోగిస్తున్నారు. పలువురు కొత్తగా కూలర్‌లను కొనుగోలు చేసుకుంటున్నారు. ఎండలు ముదిరితే కూలర్‌ల ధరలు పెరిగే అవకాశం ఉన్నందున ఇప్పుడే కూలర్‌లను తక్కువ ధరలకు కొనుగోలు చేసుకుంటున్నారు. మరికొందరు కొత్తగా ఏసీలను ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ వేసవిలో ఎండలు ముదురుతాయని భావించిన ప్రజలు ఏసీలకు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏసీలను ఏర్పాటు చేసుకునే శక్తి కలిగిన వారంతా అదేపనిలో నిమగ్నమయ్యారు. శీతల పానియాలకు గిరాకీ పెరిగింది. జ్యూస్ సెంటర్‌లలో శీతల పానియాలను తాగేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ముందు ముందు శీతల పానియాలకు మరింత గిరాకీ పెరిగే అవకాశం ఉంది. గ్రామాలు, మండలాలు పట్టణ కేంద్రాల్లో కొత్తగా జ్యూస్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మూడు, నాలుగు నెలలు జ్యూస్ షాపులకు ప్రజల రద్దీ తాకనున్నందున లాభసాటి వ్యాపారంగా భావించిన పలువురు జ్యూస్ దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. జ్యూస్ ధరలు కూడా పెంచినప్పటికి ప్రజలు తాగేందుకు వెనకాడడం లేదు. ఇదిలా ఉండగా పలువురు ప్రిజ్‌లను కొనుగోలు చేస్తున్నారు. ఇండ్లలో చల్లని నీటిని భద్రపరుచుకునేందుకు, తాగేందుకు ఫ్రిజ్‌లను వాడుతున్నారు. ఎండలు తీవ్రం అవుతున్న ఫ్రిజ్‌ల ధరలు మరింత పెరగనున్నందున ముందస్తుగా ప్రిజ్‌లను కొనుగోలు చేసుకుంటున్నారు. వాతావరణ శాఖ కూడా ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొనడంతో ప్రజలు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తీవ్రవర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ నీటిమట్టం తగ్గుతోంది. దీంతో ఎండ తీవ్రత కూడా పెరగనున్నాయని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే బావులు, బోర్లలో నీటిమట్టం తగ్గింది. అధిక శాతం గ్రామాలలో ప్రజలు త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కూడా నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించింది. ప్రాజెక్టుల్లో సైతం నీటి సామర్థ్యము తక్కువగా ఉంది. భూగర్భ నీటిమట్టం రోజు రోజుకు అడుగట్టుతుంది. ఈ క్రమంలో శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో అదికారులు నిమగ్నమయ్యారు. ఏప్రిల్, మే మాసాలలో మరింత త్రాగునీటి సమస్య ఉత్పన్నం కానందున ముందస్తుగానే పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళి త్రాగునీటి సమస్య నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అవసరం అయితే మంచినీటి ట్యాంకర్‌ల ద్వారా సైతం నీటిని సరఫరా చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందు ముందు ఉష్ణోగ్రతలు పెరగనున్న నేపథ్యంలో గుర్తించిన అదికారులు, ప్రభుత్వం త్రాగునీటి సమస్య నివారణపై దృష్టి సారించింది. ఏది ఏమైనప్పటికి ఈ వేసవిలో ఎండలు పెరగనున్నందున ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలను గమనిస్తున్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# తడవని మత్తడి

మొదటి పేజీ తరువాయి



రిజర్వాయర్ నుండి వచ్చే సాగునీటి వనరులపై ఆధారపడి సేద్యం చేసిన పంటపొలాలు చిరుపొట్ట దశల్లోనే ఎండిపోతుండడంతో గత్యంతరం లేక మండలంలోని అనంతారం, రామనపల్లి, వెల్మజాల, కుమ్మాయిపల్లి, తదితర గ్రామాల రైతులు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసుకుని పంటలు కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొన్నా పాలకులు మాత్రం కనికరం చూపడం లేదని వ్యవసాయ రైతు కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇదిలా ఉండగా రిజర్వాయర్ నుండి గుండాల మండలం వరకు తవ్విన కాలువలు, సీసీ పనులు నోచుకోకపోవడంతో మట్టితో నిండిపోయాయి. రిజర్వాయర్ నుండి వచ్చే సాగు



నీరు రాకుండా పోయినా అధికారులు అటు వైపు దృష్టి సారించిన దాఖలాలు లేవు. కోట్లాది రూపాయలు వెచ్చించి బీడు భూములను సస్యశ్యామలం చేయాలని కోట్లాది రూపాయలు వెచ్చించినా పాలకులు పూర్తి స్థాయిలో దృష్టి సారించకపోతుండడంతో కాలువ నిర్మాణం పనులు అసంపూర్తిగా ఆగిపోవడం కాకుండా కర్షకులు కన్న కలలు కలలుగా మిగిలిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్‌కు వచ్చే ప్రధాన కాలువను యుద్ధప్రాతిపదికన మీద మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నవాబ్‌పేట రిజర్వాయర్ నుండి గుండాల మండలంకు వచ్చే సాగునీటి కాలువలను తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టి సాగునీరు లేక బీటలు పారి ఎండిపోతున్న పంట పొలాలను ఏ మేరకు సాగునీరు అందించి అన్నదాతల కడకండ్లు ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.





కోట్లాది రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మాణానికి స్వీకారం చుట్టి ఏండ్లు గడిచిపోతున్నా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు నోచుకోకపోవడంతో అలంకారప్రాయంగానే రిజర్వాయర్ దర్శనమిస్తుంది. ఇదిలా ఉంటే స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్‌కు నీళ్ళు వచ్చే ప్రధాన కాలువకు పూర్తిగా లైనింగ్ పనులు చేయకుండా వదిలి వేయడంతో పూడికమట్టి నిండిపోవడంతో పిచ్చిచెట్లు మొలిచాయి. ఫలితంగా స్టేషన్‌ఘన్‌పూర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్‌కు సాగు నీరు రావడానికి సరైన కాలువ లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లే పాలకుర్తి నియోజకవర్గానికి వెళ్తుండడంతో కొండంత లక్ష్యంతో నిర్మించిన రిజర్వాయర్ నీళ్ళు లేక వెలవెలపోతుంది. ఫలితంగా ఈ

# 35 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత



## అక్రమ నిల్వ రవాణా చేస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్

## జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలతో అక్రమార్కుల ఆట కట్టిస్తున్న జిల్లా పోలీసులు

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి ఆదివారం యస్‌పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్లగొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం నకిరేకల్, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సమన్వయంతో తాటికల్ గ్రామంలో సురారపు పిచ్చయ్య ఇంట్లో అక్రమ నిల్వ ఉంచిన 22 బస్తాలలో 10 క్వింటాల్ పిడిఎస్ బియ్యం, తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మామిడాల స్టేజ్ వద్ద నుండి బోలోరో వెహికల్ ద్వారా అక్రమ రవాణా చేస్తున్న మొగిలి ఉపేందర్, మొగిలి నాగరాజు,సాయి కుమార్‌ల నుండి 50 బస్తాలలో 25 క్వింటాల్ పిడిఎస్ బియ్యం బొలోరో వెహికిల్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా యస్‌పి చందన దీప్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలైన గంజాయి, జూదం, బెట్టింగ్, అక్రమ పిడిఎస్ రైస్ రవాణా లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్‌డ్రైవ్‌లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు. అక్రమ వ్యాపారులకు అడ్డుకట్ట వేయడం కోసం నిరంతరం స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తామని అన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని వ్యాపారంలో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రెడపాక చంద్రశేఖర్ ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బఫింగ్ ప్లేట్స్, గ్లాసెస్, టిఫిన్ ప్లేట్స్ దుకాణాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు అవసరమైన పథకాలను అమలు చేయనుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకే నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటే ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, నాయకులు రెడపాక రాములు, బండ కిష్టయ్య, శివశెట్టి గౌరయ్య, కామాటి లింగయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ్మ, చెరుకు స్వామి, బండ లింగస్వామి, బుస్సు మధుసూదన్, అన్నెబోయిన రమేష్, బత్తుల సత్తయ్య, రెడపాక యాదయ్య, మిద్దెల మధు, షేక్ అసద్ అలీ, బడే రవి, జవాజి మహేష్, బుస్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. ఆదివారం నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎంజి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గోపాల్‌రెడ్డి, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోనారెడ్డితో కలిసి ఎంజి యూనివర్సిటిలో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర్‌రావు, జెడ్పి డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, నల్లగొండ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, ఎంజియు రిజిష్టార్ ప్రొఫెసర్ అల్వాల రవి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వై.ప్రశాంతి, టాస్క్ మేనేజర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మారేపల్లిలో ఘనంగా స్వామివారి తిరు కళ్యాణం





*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 25:*

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీపద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అదివారం స్వామి వారి తిరు కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా తెల్లవారుజామున తిరు కళ్యాణం, తలంబ్రాలు, గజవాహన సేవ, అరగింపు, తీర్ధప్రసాద వినియోగం, గరుడ సేవ, సదస్యం తదితర పూజా కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. యాదగిరి గుట్ట మాజీ ప్రధాన అర్చకుఉలు కారంపూడి లక్ష్మినర్సింహాచార్యులు స్వామివారి కళ్యాణాన్ని వైభ వంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణమహోత్సవానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధ/ల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు. అదే విధంగా సోమవారం తెల్లవారుజామున హన్మంత సేవ , హోమం, బలిహారణం, రథోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అలయ కమిటీ నిర్వాహాకులు తెలిపారు. కార్యక్రమంలో అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి , చైర్మన్ మట్టపల్లి వెంకన్న, గంగుల వెంకన్న, శ్రీకాంత్, బర్పటి సరిత, శ్రీను, మెండే ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, అశోక్, చక్రపాణి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోని జ్ఞానాన్ని సంపాదించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 25:*

విద్యార్థులు పాఠశాల స్థాఇ నుంచే క్రమ శిక్షణను అలవరుచుకొని చక్కని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సీఐఎస్ టెక్నాలిజీస్ పౌండర్ మాలే సతీష రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో నిర్వహించిన 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖన్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులకు భవిష్యత్‌లో ఎలాంటి ప్రణాళికతో చదివితే సక్సెస్ కాగాలరనీ, సేవాగుణం ఎలా అలవరుచుకోవాలో మంచి మాటలతో మార్గ దర్శకం చేశారు. హైదరాబాద్ స్థాయిలో ఎడ్యుకేషన్ అందిస్తున్న టైం పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. అనంతరం విద్యార్తులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన రామాయణ కథ సన్నివేశం పలువురిని అకట్టుకుంది. అదే విధంగా



మోటీవేషనల్ స్పీకర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని వారి అమూల్యమైన జ్ఞానంతో ఎన్నో రకాల ఎడ్యుకేషనల్ ట్రిక్స్‌ను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, అర్.కె. గ్యాస్ట్రోలజిస్ట్ డాక్టర్ కిర్తిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో జిమ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రారంభం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో జిమ్ సెంటర్ ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లి రోడ్డు చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ పార్కు న్యూ జిమ్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఈ జిమ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిమ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు మునుకుంట్ల సాయికుమార్, గుండెబోయిన మధు యాదవ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, లింగస్వామి, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, తాడూరి పరమేష్, సందగళ్ల సతీష్, కాంశెట్టి భాస్కట్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రామాలయ చైర్మన్ బొబ్మిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, ఊడుగు మల్లేశం తదితరులున్నారు.

## సిసి రోడ్ల ప్రారంభం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 1,9,16,19 వార్డుల్లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, దండ హిమబిందు అరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబు, గోపగోని లక్ష్మణ్, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, సందగళ్ల సతీష్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, సుర్కంటి వెంకట్‌రెడ్డి, ఆవుల ఏసు, ఊదరి యాదయ్య, ఎజాస్ తదితరులున్నారు.



## మాజీ సర్పంచు సత్యంకు ఘన సత్కారం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ సర్పంచుగా బాతరాజు సత్యం ఐదేళ్ల పాటు సమర్ధవంతంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శ గ్రామంగా తీర్చిది పదవీ ముగిసిన తర్వాత ఆదివారం గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రులు 1992-93 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయ గణేష్, అనంతుల ఐలయ్య, డి.రమేష్, బీర్ల అశోక్, జాజుల కిషోర్, బోయ మల్లేశం, బోయ రవీందర్, పి.శ్రీనురెడ్డి, పి.వెంకటాచారి, నామ గణేష్, బాతరాజు రవికుమార్, ఎండి.జహాంగీర్ తదితరులున్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 25:*



తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల టీయూ డబ్ల్యుజె(ఐజేయూ) నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిట్టల సైదులు హర్షం వ్యక్తం చేశారు. అదివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరుకు ప్రెస్ అకాడమీ చొరవ చూపించాలని వారు కోరారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా ఉపాధ్యాక్షులు పేలపూడి బాలకృష్ణ, సముద్రాల దామోదర్, చాపల నరేందర్, అలుగుల వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రమేష్

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



జుగ్రామాల్లో దోపిడీలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమేష్ కోరారు. మండలంలోని జైనపల్లి గ్రామంలో ఆదివారం దొంగతనాలు, అసాంఘిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరించినా, అనుమానిత వ్యక్తులు కనిపించినా పోలీసుకుల సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఎస్ఐ రమేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత స్పూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, మాజీ సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఆకుల ప్రభాకర్, కవడపు శివారెడ్డి, వెంగళ భూపాల్‌రెడ్డి, చెవుల సత్తిరెడ్డి, మునిగళ్ల కృష్ణ, వెంగళ ప్రతాప్‌రెడ్డి, మూల స్వామి, టీం కెప్టెన్లు, దండెం వెంకటేశం, దండెం రవీందర్, వెంగళ భాస్కర్‌రెడ్డి, ఆకుల అఖిల్ తదితరులున్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** గ్రామాల్లో మద్యపాన నిషేదం ఉన్నందున ఎలాంటి మద్యంను విక్రయించరాదని ఎస్ఐ జగన్ హెచ్చరించారు. నారాయణపురం మండల పరిధిలోని సరళ మైసమ్మ దేవాలయం సమీపంలో చిలువేరు చంద్రశేఖర్ కిరాణా షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ జగన్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను గుర్తించి వాటిని స్వాదీనం చేసుకుని స్టేసన్‌కు తీసుకెళ్లి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



# మండలంలో ఎండిన వరిపైర్లు

*నడిగూడెం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :*





ఈ యాసంగిలో సాగు చేసిన వరిపైర్లు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తీవ్రవర్షాభావ పరిస్థితులతో నీరు అందక వరి పైర్లు ఎండిపోయాయి. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు పూర్తి స్థాయిలో అందకపోవడం భూగర్భనీటిమట్టం అడుగంటడం తదితర కారణాలతో ఈ యాసంగి వరిపైర్లు ఎండిపోయాయి. పంట దిగుబడిపై రైతులు ఆశలు వదులుకున్నారు. అప్పుల పాలు అవ్వక తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, నడిగూడెం తదితర గ్రామాల్లో ఎడమ కాలువ కింద సాగు చేసిన వరిపైర్లు ఎండిపోయాయి. వాతావరణంలో మార్పుతో తెగుళ్ళు సోకగా అదనపు పెట్టుబడి పెట్టి తెగుళ్ళ నివారణకు చర్యలు తీసుకున్నప్పటికి ఫలితం లేకుండా పోయింది. దీంతో పెట్టుబడి పెరిగిందే తప్ప తెగుళ్ళు అదుపులోకి రాలేదని, వరిపైర్లు ఎండిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అగ్గితెగులు, పాముపొడ, తదితర తెగుళ్ళ భారిన వరిపైర్లు పడ్డాయి. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని తెగుళ్ళ నివారణ చర్యలు చేపట్టినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. వెదజల్లే పద్దతిలో వరి సాగు చేసినప్పటికి పరిస్థితి అనుకూలించలేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ యాసంగి వరి పంటపై రైతులు ఆశలు వదులుకున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం మంజూరు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే నేతకు అరుదైన గౌరవం

*కోదాడ రూరల్,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



జర్నలిస్టుల సమస్యలు తెలిపిన వ్యక్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కే.శ్రీనివాస్ రెడ్డి నియమించడం ప్రభుత్వం తీసుకున్న సరైన నిర్ణయం అని టీయూడబ్ల్యూజేహెచ్ 143 జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, టిడబ్ల్యూజే 143 నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి అని అన్నారు. విశాలాంధ్ర పత్రికకు సంపాదకులుగా పనిచేసారని, ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక ఎడిటర్‌గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. జర్నలిస్టుల చిరకాల కలయినటువంటి ఇండ్ల స్థలాల పంపకం ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

**-మండల అధ్యక్షులుగా దేగ హనుమంత్ నియామకం**



**అనంతగిరి,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** అనంతగిరి మండల మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించుకున్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతగిరి మండల మల్టీపర్పస్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడిగా దేగ మనుమంతు, ఉపాధ్యక్షులుగా పద్మ, కార్యదర్శిగా తమలపాకుల విజయ, కోశాధికారిగా గుండు సురేష్, సహాయ కార్యదర్శిగా జక్కం చంద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుంటామని, కార్మికులలో ఎవరికి ఆపద వచ్చిన వెంటనే ఆదుకుంటామని తెలిపారు. కార్మికులందరూ సంఘటితంగా ఉంటూ, సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు.





# సాగర్ నీటితో చెరువులు నింపాలి

*నడిగూడెం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :*

ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో సాగర్ నీటితో చెరువులను నింపి త్రాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ ఏడాది వేసవిలో త్రాగునీటి సమస్య తీవ్రమవుతుందని అన్నారు. ఇప్పటికే బోర్లు, బావులు ఎండిపోయాయని చెరువుల్లో నీటి మట్టం తగ్గిందన్నారు. ముందు ముందు ఎండలు మండనున్నందున ముందు జాగ్రత్తగా సాగర్ నీటితో చెరువులు నింపితే సాగునీటి సమస్యను పరిష్కరించు కోవచ్చునని అన్నారు. ప్రభుత్వానికి సంబంధిత ఉన్నతాధికారులకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలను కూడా అందజేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఇప్పటికే త్రాగునీటి సమస్య పెరిగిందన్నారు. ఏప్రిల్, మే మాసాల్లో మరింత సాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి త్రాగునీటి సమస్య పరిష్కారానికి సాగర్ నీటితో చెరువులు నింపాలని ఆయన కోరారు.

# ఎమ్మార్పీఎస్ సన్మానం

*నడిగూడెం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటించిన ఫలితాల్లో మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కలకొండ సృజన్‌కుమార్, శ్యామల దంపతులు ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. ఆదివారం వారిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భార్యభర్తల ఇరువురికి ఉద్యోగాలు రావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని వారు రుజువు చేశారని అన్నారు. కొంతకాలంగా కష్టపడి చదువుతూ ఉద్యోగాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పి.నవీన్‌కుమార్ మాదిగ, నాగరాజు, వంశీ, శ్రీధర్, పాల్గొన్నారు.

# గంజాయి విక్రత అరెస్ట్


*కోదాడ రూరల్,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



ప్రభుత్వ నిషేధిత పదార్థమైన గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఒక యువకుడిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బొత్స అఖిల్ హైదరాబాదులో ఫామ్ డి థర్డ్ ఇయర్ చదువుతున్నట్లు తెలిపారు. హైదరాబాదులో గంజాయి సేవించ డానికి అలవాటు పడి పట్టణంలోని గణేష్ నగర్‌కు చెందిన అవిడి రాఘవ అనే మిత్రులతో కలిసి జగ్గయ్యపేట నుండి కొనుగోలు చేసుకుని వచ్చి పట్టణంలో సేవించేవారు. జగ్గయ్యపేటకు చెందిన బొజ్జగాని రోహిత్ వద్ద తక్కు మొత్తానికి గంజాయిని కొనుగోలు చేసి పట్టణానికి తీసుకువచ్చి తాము సేవించి, మిగిలింది బస్టాండ్ పరిసర ప్రాంతాలలో లాభానికి విక్రయిస్తూనే వాడని తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం పట్టణంలోని బస్టాండ్‌లో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ముందస్తు సమాచారం మేరకు పట్టణ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రాఘవ రోహిత్‌లో పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. నిషేధిత పదార్థాలను ఎవరు సేవించినా, విక్రయించిన వారి సమాచారాన్ని తమకు అందజేయవలసిందిగా ఆయన కోరారు.

# పశువులకు మేతగా ఎండిపోతున్న వరి పొలాలు

*కోదాడ రూరల్,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ ఎడుమ కాలువ ఆయకట్టు పరిధిలోని కోదాడ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన వరి పైరు పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయేసరికి రైతులు చేసేదేమీ లేక కొంతమేర పంటపై ఆశలు వదులుకొని పశువులకు మేతగా మేపుతున్నారు. సాగర్ నుండి ఒక తడి నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విశ్వకర్మయోజన పథకాన్ని ఉపయోగించుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మయోజన పథకాన్ని వినియోగించుకోవాలని కోదాడ నియోజకవర్గ బీజేపీ విశ్వకర్మయోజన కో.ఆర్డినేటర్ వంగవీటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ పథక ప్రాముఖ్యతను తెలియజేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని నడిగూడెం, మునగాల, చిలుకూరు, అనంతగిరి, కోదాడ, తదితర మండలాలలో ప్రజలకు తెలియపరుస్తున్నట్లు తెలిపారు. మార్చి 1న కోదాడలో విశ్వకర్మయోజన పథక సమ్మేళన సమావేశం నిర్వహిస్తున్నందున ధరఖాస్తుదారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. పథక ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘ వర్క్‌షాపు

**నడిగూడెం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** ఈ నెల 26న కోదాడలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ సూర్యాపేట జిల్లా స్థాయి వర్క్‌షాపును నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్క్‌షాపులో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నందున సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. వర్క్‌షాపుకు జిల్లాలోని వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు మండల, గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలన్నారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున సభ్యులు సమావేశ ప్రాధాన్యతను గురించి సకాలంలో హాజరు కావాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నలుగురికి గాయాలు

కట్టంగూర్,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ముగ్గురికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని ఎరసానిగూడెం స్టేజీ వద్ద చోటు చేసుకొంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా బాలమూర్ మండలం గద్వాల గ్రామానికి చెందిన గోవిందు బాలయ్య హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సహారా హిల్స్ కాలనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడు మండలం ఎర్రవరం గ్రామంలోని ఉగ్రబాలనరసింహస్వామిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో కలిసి కారులో బయలుదేరారు. మార్గమధ్యంలో ఎరసాని గూడెం స్టేజీ వద్దకు రాగానే డ్రైవింగ్ చేస్తున్న గోవిందు లింగస్వామి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన పార్కింగ్లో ఆగిఉన్న ట్యాంకర్ను వెనుక నుండి ఢీకొట్టాడు. ప్రమాదంలో గోవిందు బాలయ్య (50) తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవింగ్ చేస్తున్న లింగస్వామితో పాటు గోవిందు చందన, గోవిందు నామీష్‌లకు తీవ్ర, గోవిందు అంకృతకు స్వల్ప గాయా లయ్యాయి. క్షతగ్రాతులను నార్కట్‌పల్లి కామినేని ఆసు పత్రికి తరలించారు. ఈమేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ ఎఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## నార్కట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి


నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

చిట్యాల నుండి వ్యవసాయ మార్కెట్ నుండి బైఫరికేషన్ చేసి నార్కట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని అక్కెనపల్లి మాజీ ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కోరారు. తక్కువ గ్రామాలు ఉన్న చిట్యాల నుండి ఎక్కువ గ్రామాలు ఉన్న నార్కట్‌పల్లిని శాస్త్రీయ పద్ధతిలో రైతుల ప్రయోజనాలను మరియు సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని బైఫరికేషన్ చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం

కట్టంగూర్,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని ఈదులూరు ఉన్నతపాఠశాల 1984-85బ్యాచ్ పదవతరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అప్పటి విద్యార్థులు తమ అపురూప జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దాదాపు 40సంవత్సరాల నాటి తమ జ్ఞాపకాలను ఒకరినొకరు కలిసి కష్టసుఖాలను, యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకవరం లక్ష్మణాచారి, కంచర్ల లింగారెడ్డి, మహమూద్‌అలీ పూర్వ విద్యార్థులు చింత శ్యాంసుందర్, మదనాచారి, చిలుకల శ్రీను, పులి పాపయ్య, వింజమూరి వెంకటేశ్వర్లు, కె.ప్రభావతి, మనుమంతు, కె.రామచంద్రయ్య, బ్రహ్మచారి, శోభారాణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మూడోమారు అధికారంలోకి రావడం ఖాయం

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి

డిండి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త



కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం తథ్యమని బిజెపి నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షు లు నాగం వర్షిత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం డిండి మండల కేంద్రంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఈజె గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బిజెపి మండలస్థాయి సమావేశానికి వర్షిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న నల్గొండ పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర డిండి మండల కేంద్రంలో ప్రారంభం అవుతుందని, దేశంలో మరోమారు నరేంద్రమోదీ పాలనకు బాటలు వేసే విధంగా ప్రజలను ప్రభావితం చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని పిలుపు నివారు. 3వసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా చేయడంలో మన నల్గొండ పార్లమెంట్ పాత్ర కూడా ఉండాలని అలా ఉండాలంటే నల్గొండ పార్లమెంట్ గెలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పోతెపాక సాంబయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ. సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జల్లా భాస్కర్, ఎలకుర్తి జైపాల్, నల్లగస్తుల వెంకటయ్య. గాయాల రాఘవ,దస్తేశ్వర్ శ్రీనివాస్. సాయిగౌడ్, అమృత్, అంజి, శేషాద్రీ, శ్రీకాంత్. సురేష్. బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా - కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని నిర్మించనున్న గ్రామ దేవతల ఆలయాల పరిరక్షణకు పూర్తిగా సహకరిస్తానని రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు హైదరాబాదులోని ఆయన నివాసంలో కలువగా ఆలయాల నిర్మాణానికి రూ.3లక్షలు విరాళం ఇస్తానని, వాటి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అభివృద్ధికి కమిటీ సభ్యులు ఆలయనను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు, రాధారపు భిక్షపతి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, పుల్లెంల శ్రీనివాస్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వేముల నర్సింహ్మా, సత్తయ్య, సామ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త.




కొత్తగూడెంలో సింగరేణికి సంబంధించిన 10.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్స వంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ పాల్గొనగా వారితో కలిసి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణం ఆదివారం మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వ హించారు. అలనాటి తమ గురువులను ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, అంజయ్య, మోహన్ రెడ్డి, సత్యనారాయణలను ఆహ్వానించి వారిని పూజించి తగురతిన సత్కరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తమ తమ అనుభవాలను ప్రస్తుత తమ పరిస్థితులను పంచుకున్నారు. 35 ఏళ్ల తర్వాత తమను గుర్తుంచుకుని అదే విధంగా తోటి విద్యార్థులను కలుపుకుని సమ్మేళ్ళణం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమం ఆసాంతం అందరూ ఒకరినొకరు పలుకరించుకుంటూ, అనుభవాలను అనుభూతులను పంచు కుంటూ, యోగక్షేమాలు కనుక్కుంటూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో దాసరి రాములు, అలంపల్లి వేణు, భిక్షమాచారి, సిద్ధయ్య, శ్రీదేవి, అర్థం శ్రీను, అద్దంకి శ్రీను, గంజి శ్రీను, బుద్ధ వెంకటేశం, నరసింహ, రమేశ్‌చంద్ర, రవి, వెకటేశం, పూర్ణచంద్ర, ఈశ్వరమ్మ, రమాదేవి పలువురు విద్యార్థులు హాజరు అయి ఆనందోత్సాహంగా గడిపారు.

# యువతకు క్రికెట్ కిట్ పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో యువకులకు ఆదివారం యాదగిరి క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. యాదగిరి అనే యువకుడు చందుర్తి మండల కేంద్రం స్నేహితులకు తన సొంత డబ్బులతో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు, నాయకులు హైమద్, దేవస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను నిర్బంధించిన కైరళి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

...బిజెవైఎం

**చండూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని కైరళి పఠశాలలో యుకెజి చదువుతున్న వైశ్యనందన్, ఎల్‌కెజి చదువుతున్న యశ్విక అనే విద్యార్థులను పాఠశాల ఫీజు చెల్లించలేదని తరగతి చీకటి గదిలో నిర్బంధించిన కైరళి పాఠశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని చండూరు మండల భారతీయ జనతాపార్టీ యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మునుగోడు మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిఆర స్వామి వృత్తి రీత్యా లారీ డ్రైవర్. తన ఇద్దరు పిల్లల ఫీజు 48వేల రూపాయలు చెల్లించినప్పటికీ బస్సు ఫీజు చెల్లించలేదని తరగతి గదిలో ఇద్దరు చిన్నారులను సాయంత్రం 7 గంటల వరకు



నిర్బంధించడంతో తల్లి స్వాతి కంగారుపడి పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌ను నిలదీయగా మహిళ అని కూడా చూడకుండా దాడి చేయడం అమానుష మన్నారు. జిల్లా విద్యాధికారి పూర్తి విచారణ జరిపి పాఠశాల గుర్తింపును రద్దు చేసి,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బెల్టు షాపుల నిర్మూలకు సహకరించాలి

**చండూరురూరల్,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**




మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాను సారం ఆదివారం నేర్మట, ఇడికుడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్కల ఎలక్షన్, కడారి లక్ష్మణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో బెల్టు షాపుల నిర్మూలన కమిటీలను వేశారు.కమిటీలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపుల నిర్మూలకు సహకరించాలని అన్నారు.బెల్టు షాపులవల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు శుజాుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యం, అబ్బనబోయిన లింగయ్య కొరిమి ఓంకారం, భూతరాజు ఆంజనేయులు,సాపిడి రాములు, బొమ్మరగోని సైదులు, ఇరిగి రాజు, కడారి లక్ష్మణ్, దాసరి ఆంజనేయులు,నరసింహ,బుర్ర మధు, వంతంగి వీరయ్య, వంతంగి గిరి , నకిరేస్వామి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## సీతారామచంద్ర స్వామి అనుగ్రహం పొందాలి

.....మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చందంపేట,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సీతారామచంద్రస్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం చందంపేట మండలం పెద్దమూల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చందంపేట మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్‌నాయక్, రమావత్ తులిసిరాం,బొడ్డుపల్లి కృష్ణ, సత్య నారాయణ, వాడిత్య బాలు, రవి, శోభన్, సైదులు, అంజి ,వెంకటయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలిచిన ముత్తు

**చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన సత్తయ్యకు ముగ్గురు కుమార్తెలు. కాగా ఒక కూతురుకు కొన్నిరోజుల క్రితం వివాహం అయ్యింది.రెండో కూతురికి పెళ్లి కుదరడం,వచ్చే నెలలో పెళ్లికి ముహూర్తం నిర్ణయించడంతో ఎటూ తోచని స్థితిలో పడ్డాడు సత్తయ్య.పేద కుటుంబానికి చెందిన సత్తయ్యకు పెండ్లి ఖర్చులు భారంగా మారడంతో సహాయం కోరుతూ పగడాల మెమోరియల్ ఫౌండేషన్‌ను సంప్రదించగా,వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆడబిడ్డ పెళ్లి ఖర్చులకు గాను ఫౌండేషన్ తరుపున 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఏ ఇబ్బంది కలిగినా తమ ఫౌండేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మాద్దుల శిరీష,ట్రెజరర్ పగడాల కళ్యాణ్,మొగిలి కిషన్ ఫౌండేషన్ సభ్యులు నల్ల నాగరాజు, నాంపల్లి పరమేష్,తదితరులు ఉన్నారు.

## చలో యాదగిరిగుట్ట మహాసభను విజయవంతం చేయండి

**చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



ఈ నెల 27న తలపెట్టిన చలో యాదగిరి గుట్ట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మాన రవి కుమార్ ఆదివారం వైద్య ఉద్యోగులకు పిలుపునిచ్చారు. వైద్య ఉద్యోగుల డిమాండ్‌ల కొరకు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, ఎన్ఎంఆర్ విధానం ,సమాన పనికి సమాన వేతనం తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసి ఎన్ ఎంలను , సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యు లర్ చేయాలని,104 వాహనాలను పునరుద్దరించాలని,స్థానికత ఆధారంగా 317 జీవో అమలు చేయాలని అన్నారు. పిఆర్‌సిని ప్రకటించి పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న పారా మెడికల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసూనత పబ్లిక్ హెల్త్,మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐఎన్‌టియుసి 7852 అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 55వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి


**బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం నీళ్లతండా, చోక్ల తాండా నుంచి పెద్ద పలుగు తండా వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. బిటి రోడ్డు సౌకర్యం లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బొక్య సక్రు నాయక్, బానోతు పాండు నాయక్ తదితరులున్నారు.

## జనగాంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1992-93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్, శాస్త్రి, పురుషోత్తం రాజు, వనమ్మ, సలీమా, పూర్వ విద్యార్థులు బెల్లంకొండ క్రిష్ణయ్య, లక్ష్మీపతి, లక్ష్మయ్య, రాములు, వెంకటేశం, శ్రీను, రవి, భిక్షం, జంగయ్య, సుధాకర్, ధనలక్ష్మి, పద్మ, సైదులు తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన పంబాల కృష్ణయ్య,బండేటి వంశీ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఆదివారం చిత్రియాల గ్రామంలో బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వేరు వేరుగా పరామర్శింంచారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ వెంట బిఆర్ఎస్ చందంపేట మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ,గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్‌నాయక్, రమావత్ తులిసిరాం, బొడ్డుపల్లి కృష్ణ,సత్య నారాయణ, వాడిత్య బాలు, రవి, శోభన్, సైదులు, అంజి ,వెంకటయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.

## నూతన భవనాల ప్రారంభోత్సవానికి కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** మహాత్మాగాంధి యునివర్సిటీలో నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎగ్జామ్ బ్రాంచ్ భవనాలను రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ప్రారంభించనున్నారు.అంతకుముందు యూనివర్సిటీలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ మరియు టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరుగనున్న మెగా జాబ్ మేళాను ప్రరంభించనున్నారని , కార్యక్రమంలో పాల్గొనడానికి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు హాజరుకానున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా అధికారులు పలు దఫాలు పర్యటించి పర్యవేక్షించారు.

# రైతులను ఆదుకోవాలి

**చిట్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**

భూగర్భ జలాలు అడుగంటి వరి పంట పొలాలు ఎండిపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో ఆదివారం సిపిఎం రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయి పశువులను మేపుతున్న వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. సరైన వర్షాలు లేక బోరు బావులు ఎండి, పెట్టిన పెట్టుబడులు రాక, రైతులు అప్పుల బాధలు భరించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు



సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహా, మండల నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు గుండాల యాదయ్య, బొబ్బలి వెంకట్‌రెడ్డి, పోతులూరి, గోకుల సత్తిరెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




# చిట్యాల సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చిట్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**

చిట్యాలలోని సత్సంగ్ కేంద్రంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక లోయోలా ఉన్నత పాఠశాల సమీపంలోని సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ప్రముఖ గమన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి జనహిత సేవ ట్రస్ట్ సహకారంతో స్థానికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఈకో ఆతో పాటు పలు పరీక్షలు చేసి సలహాలు సూచనలు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, బాసూరి,



వైద్యులు సుజీత్ కుమార్ త్రిపాటి, అరుణ్ సాహూ, నందకిషోర్, దీప సుందర్ సింగ్. కృష్ణవేణమ్మ, పిఎస్వి మణికంఠ, తుల్జరాణితో పాటు సేవకులు పాల్గొన్నారు.

# టిఎస్ యంఆర్‌పిఎస్ నియోజకవర్గ సత్యనారాయణ

**చిట్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**



టిఎస్ ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన పొలేపల్లి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, గౌరవ అధ్యక్షులు సంద్ర వెంకటయ్య, జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు, రాష్ట్ర నాయకులు కందుల సైదులు, మంద వెంకన్న, బాలకృష్ణ, దాసరి నాగరాజులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

# మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



నేడు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం వేదికగా సుమారు 100కు పైగా ఫార్మా ఐటి ఇతర రంగాల నుండి నుండి కంపెనీలు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్‌ల ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మెగా జాబ్ మేళాకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.పదివేలకు పైగా ఉద్యోగార్థులు హాజరుకానున్న దృష్ట్యా అదే స్థాయిలో సదూపాయాలను సిద్ధపరుస్తున్నారు.ప్రభుత్వం అధికారికంగా టాస్క్, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్మెంట్ కౌన్సిల్‌ల సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విశ్వవిద్యాలయం సిబ్బంది మరియు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు శ్రిస్తున్నారు.ఎంపికకు హాజరు కాబోవు ఉద్యోగార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పాటు బయోడేటాతో హాజరు కావాలని, రెండు మూడు ఇంటర్వ్యూలకు హాజరు కావాలనుకునే వారు తగినన్ని బయోడేటాలతో రావాలని టాస్క్ ప్రతినిధులు తెలిపారు.ఉద్యోగార్థులు వారి తల్లిదండ్రులు రానున్న నేపథ్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లకు ప్రత్యేకమైన శిక్షణను అందించారు.రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఇతర అధికారులతో ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆయన వెంట కె.అరుణ ప్రియ, ప్రేమ్ సాగర్, శ్రీ హరీష్ కుమార్, మద్దిలేటి, దోమల రమేశ్, వై.ప్రశాంతి, శైలజ, మురళి, శ్రీనివాస్ రెడ్డి, హరి తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన షేక్ బషీరుద్దీన్ అనారోగ్యంతో మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆదివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, జగని బిక్షం రెడ్డి, బొబ్బల రాంరెడ్డి, కృష్ణారెడ్డి, ఆగు అశోక్ తదితరులు ఉన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ నియామకం పట్ల హర్షం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



మీడియారంగంలో విశిష్ట సేవలందిస్తూ జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపుతూ వారికి అండగా నిలుస్తున్న సీనియర్ జర్నలిస్టు సంపాదకులు ఐజెయు ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ అధ్యక్షుడు నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కె.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల పట్ల మండల మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ముమ్మందు మరిన్ని పదవులను చేపట్టి మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉండాలని కోరుకున్నారు.ఆయన నియామకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు.శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో దేవరశెట్టి నారాయణ,బాశెట్టి శ్రీనివాస్,బండారు రాంబాబు, పసునూరి శేఖర్,శివశంకర్,ప్రజ్ఞాపురం కృష్ణ, సాదత్ అలీ, కృష్ణ, రమేశ్, తిరుమల్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకార సంఘం చైర్మన్ బండమీది లింగస్వామి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



చెర్వుగట్టు గ్రామపంచాయితీ మత్స్యకార సంఘం అధ్యక్షునిగా గ్రామానికి చెందిన బండమది లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షున్ని మరియు కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.వీరిని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.కమిటి ఉపాధ్యక్షుడు మరియు సభ్యులుగా వనం శంకర్, రామలింగం, వనం శంకర్, రవి, కుక్కల నర్సింహ్మా, వనం రాజు, శుభంబాబు, పిట్టల రమేశ్‌లను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కేతేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి తిరుపతాంబ గోపాయస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

# డిండిలో కెటిఆర్‌కు ఘనస్వాగతం

**డిండి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

బిఆర్ఎస్ కార్యకర్తల అచ్చంపేటలో జరిగే సమావేశానికి రోడ్డు మార్గం ద్వారా వెళుతున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలకు కెటిఆర్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను,జంతుక రేణయ్య, గుర్రం సురేష్, రషీద్, బాసిత్, మాధవ్ గౌడ్, పీర్ మహమ్మద్, ఈశ్వరయ్య, పురుషోత్తం,మూడవత్ జైపాల్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బండ అమృతారెడ్డి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ అధ్యక్షుడు నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కె.శ్రీనివాస్ రెడ్డికి బండ అమృతా రెడ్డి మరియు సుబ్రహ్మణ్యంలో ఆదివారం శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .



# సేవాలాల్ ఆశయాలు గిరిజనులకు స్ఫూర్తి

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



గిరిజనులకు ఆరాధ్యా దైవంశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలే గిరిజనులకు యువతకు స్ఫూర్తి అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు నాగార్జునసాగర్ హిల్ కాలనీ సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మార్గం అందరికీ ఆచరణీయమని, అహింసమార్గాన్ని సూచించిన శాంతి పరస్పర సహకారం కోసం కృషి చేశారన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆనాడు చెప్పిన గొప్ప మనిషి అని పేర్కొన్నారు. ప్రతి తండాలలో మారుమూల గూడెంలలో వారి ఆశయాలను తీసుకుపోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గిరిజనులకు ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు అధనంగా మరో కోటి రూపాయలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, బంజార సీనియర్ నాయకులు శంకర్ నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు బాబురావు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవాన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు భారతి భాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, కోశాదికారి సక్రునాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, నాయకులు బిక్షం నాయక్, మేరావత్ ముని నాయక్, జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ చందులాల్ నాయక్, కౌన్సిలర్స్ మంగ్తా నాయక్, మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్, చంద్రమౌళి నాయక్, పాండు నాయక్, సర్దార్ నాయక్, భీలు నాయక్, రమణ నాయక్, దినేష్ నాయక్, సక్రు నాయక్, శంకర్ నాయక్, నరేష్ నాయక్, నాయకులు మహిళ నాయకులు మత్రి నాయ ఐమ్మ, ఎమ్మార్వో, ఎంపిడిఓలు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గిరిజన నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా

**జాబ్ మేళాను ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సోమవారం ఉదయం 9 గంటలకు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. జాబ్‌మేళాకు వేలాదిమంది యువతి,యువకులు హాజరుకానున్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున ఈ జాబ్‌మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# ఘనంగా బిసి గురుకుల 36వ వార్షికోత్సవ వేడుకలు

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల 36వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గురుకుల ప్రిన్సిపాల్ రజనీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా ఆర్‌సిఓ ఎం. షకీన హాజరై ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కళాప్రదర్శనలు ఎంగానో ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం నల్లగొండ జిల్లా ఆర్‌సిఓ షకీనా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండలోని అన్ని గురుకులాల కంటే కూడా నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలకు ఒక ప్రత్యేకత ఉందని విశాలమైన వాతావరణంలో పాఠశాల నెలకొల్పబడిందని విద్యార్థులు నాగార్జునసాగర్ గురుకులంలోనే ఆసక్తి చూపిస్తుంటారని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు వస్తాయని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ మాట్లాడుతూ 1987 సంవత్సరంలో పాఠశాల నెలకొల్పబడిందని అప్పటి నుండి అనేక మంది పూర్వ విద్యార్థులు చదువుకొని ఉన్నత పదవుల్లో ఉన్నారని అన్నారు. నందికొండ కౌన్సిలర్ మంగ్తా నాయక్ మాట్లాడుతూ పూర్వం మేము చదువుకునే రోజుల్లో హాస్టల్ ఉంటూ చాలా చాలని అన్నంతో ఎంతో కష్టపడి చదువుకొని ఈస్థాయిలో ఉన్నామని అలాగే మీరు కూడా ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరాలని చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాట్కో ఫార్మా అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ పాటిల్, నాట్కో ఏజింఎ రంజిత్ కుమార్, ఎంజెపిటి బిసి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవీంద్ర చారి, కెనరాబ్యాంక్ మేనేజర్ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా. కె.శ్రీనివాసురెడ్డి నియామకం పట్ల టియుడబ్ల్యూజే జిల్లా కమిటి హర్షం



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయు అధ్యక్షులు కె. శ్రీనివాస్‌రెడ్డిని నియమించడం పట్ల టియుడబ్ల్యూజే నల్లగొండ జిల్లా కమిటి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పులిమామిడి మహేందర్‌రెడ్డి, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు దోటి శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ అయిన కె. శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు చేకూరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులతో పాటు ఇల్లు, ఇళ్ళ స్థలాలపై శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకు సముచితమైన న్యాయం చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నూతనంగా నియమించబడ్డ శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవాడు కావడం జిల్లా జర్నలిస్టులకు ఎంతగానో గర్వకారణం అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తుంది

**వరల్డ్ హిందూ లయన్స్ ఫౌండర్, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్**

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*




కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని వరల్డ్ హిందూ లయన్స్ వ్యవస్థాపకుడు బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ అన్నారు. పట్టణంలోని ఎన్‌జి కళాశాల మైదానంలో ఖేలో తెలంగాణ వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి జూనియర్ సబ్ జూనియర్ క్రీడలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా వరల్డ్ హిందూ లయన్స్ వ్యవస్థాపకుడు, బిజెపి జాతీయ ఓబిసి సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ హాజరై పోటీలలో గెలుపొందిన టీంలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో ఒలంపిక్ క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ దేశాలలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్ ప్రపంచ దేశాల సరసన నిలబెట్టడమే ప్రధాని మోడీ లక్ష్యమన్నారు. నల్లగొండ పార్లమెంట్ యువత కోసం 38 మండలాలు నుంచి 16 క్రికెట్ టీంలో ఈ పోటీల్లో పాల్గొన్నాయని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కెటగిరి మొదటి బహుమతి రంగారెడ్డి అత్యుత్తమ ప్రదర్శన సాధించారు. ద్వితీయ బహుమతి అదిలాబాద్ సాధించింది. తృతీయ బహుమతి హైద్రాబాద్ మరియు నిజామాబాద్ దక్కించుకున్నాయని తెలిపారు. రంగారెడ్డి 3 బంగారు పతకాలు, నిజామాబాద్ 1 స్వర్ణం, రజతం1, కాంస్యం1 సాధించి అసాధరణ ప్రతిభ కనబరిచింది నల్లగొండ జిల్లా అద్భుత ప్రతిభ కనబరిచి 1 రజతం, 1 కాంస్యం సాధించింది. అదిలాబాద్ 1 రజతం, 1 కాంస్యంతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. హైద్రాబాద్, వరంగల్ జట్లు చెరో 2 కాంస్య పతకాలను, సాధించగా మహబూబ్‌నగర్ 1 రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్, తెలంగాణ సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రేమ్‌రాజ్, స్పోర్ట్స్ మేనేజర్ బి వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఎండి జహీవుద్దీన్, జిహెచ్ఎంసి రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్‌నాథ్, శ్రీధర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*గుర్రంపోడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడ్ మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సీసీ రోడ్డు పనులను నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులకు చేపట్టవలసిన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నీళ్లు లేక పొట్ట దశలో ఎండిపోయిన వరి పొలాలు..ఆందోళన చెందుతున్న రైతులు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అరుగాలం శ్రమించి రైతులు సాగు చేసిన పంటలు..వర్షాలు లేక జలాశయాల్లో నీరెండి పోయింది..భూగర్భ జలాలు అందుగంటిపోయి..బోరుబావులు వట్టిపోయి దర్శనమిస్తున్నాయి. పంట చేతికి వొచ్చే సమయంలో..నీరందక పొట్టదశలోకి వచ్చిన వరి పంట కళ్ళముందే ఎండిపోతుంటే..దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్న దుస్థితి.. మిర్యాలగూడ మండలంలోని ఆయకట్టు చివరి భూముల్లో నెలకొంది. మిర్యాలగూడ మండల కాల్వపల్లి గ్రామానికి చెందిన రైతులు మూసినది శివారు ఆయకట్టులో సుమారు 200 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉంది. కాగా సాగు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు సైదులు, శ్రీను, అంజయ్య, లాజర్, ఉపేందర్, ఎల్లయ్యలు ఎండిపోయిన పంటలను చూపుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టుకు నీటి విడుదల లేకపోవడంతో కాలువల ద్వారా నీరు అందే పరిస్థితి లేదు. కుంటలు చెరువులు మూసీ నదిలో సైతం నీటి నిల్వలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరుబావులు కూడా ఒట్టిపోయే పరిస్థితి నెలకొందని, మరికొద్ది రోజులైతే చేతికి అంది వచ్చే పంట కళ్ళముందే ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంటలను కాపాడేందుకు అధికారులు, పాలకులు చొరవ చూపి మరో విడత ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. ఇదీ





ఇలా ఉండగా భూగర్భ జలాలు అడుగంటి బోరుబావులు వట్టిపోవడంతో మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో రైతులు వాటర్‌ట్యాంక్ ద్వారా పొలాలకు నీళ్లు పోస్తున్నారు.

## 317 జీవో సవరణతో,ఉద్యోగుల ఇబ్బందులు తొలగింపు

మిర్యాలగూడ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 317తో నష్టం వాటిల్లి సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, 317 జీవో సవరణ కోసం వైద్యఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ్మా చైర్మన్‌గా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల అధ్వర్యంలో కమిటీ వేయడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తుందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ తెలిపారు. ఆదివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల అభిప్రాయం తీసుకోకుండానే ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని, అయినప్పటికీ అనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. దీంతో రెండేళ్ల నుంచి ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 317 జీఓ సవరణ, సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయం తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. 317 జీవో ద్వారా ఇతర ప్రాంతాలకు ఆకస్మికంగా బదిలీ అయిన వారికి వారి అభిప్రాయం ప్రకారం జిల్లాలు కేటాయించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన మూడు డిఏలను ఉగాది నాటికి ఇవ్వాలని, పిఆర్‌సి కమిటీ రిపోర్టును వెంటనే తెప్పించి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపి, మక్తానాయక్, సైదానాయక్, లాలు, శ్రీను, రమేష్, చీనానాయక్, హరి, కోట్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేరా పరిశ్రమ నిర్మాణం ఆపాలి

- ఉన్న పరిశ్రమలతో అనేక ఇబ్బందులు పడుతున్నాం .. కొత్త పరిశ్రమలు మాకొద్దు
- నూతన పరిశ్రమ ఏర్పాటుకు ఒప్పుకోం- ప్రైవేట్ కంపెనీ శంకుస్థాపనకు మంత్రులు హాజరు కావడం ఏంటి ?- పరిశ్రమ నిర్మిస్తే చూస్తూ ఊరుకోం,ఎంతకైనా



చింతలపాలెం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఇన్నోవేరా లైఫ్ సైన్స్ పరిశ్రమ నిర్మాణం ఉన్న పళంగా ఆపాలని దొండపాడు గ్రామస్థులు ఆదివారం సాయంత్రం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొండపాడు గ్రామానికి మంత్రులు హడావిడిగా వచ్చి శంకుస్థాపన చేసి వెళ్లిన ఇన్నోవేరా లైఫ్ సైన్స్ పరిశ్రమ మాకు వద్దు అన్నారు. అయినా ప్రభుత్వనిధులు, సదుపాయాలతో ప్రైవేట్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు రావడం ఏంటి ? ఇందులో అంతరార్థం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. గతంలో 2019 సంవత్సరంలో నిర్మించాలని అనుకున్న ఎస్‌జిఆర్, ఎస్ఆర్ఆర్ ఫార్మస్యూటికల్ కంపెనీని గ్రామస్తులు అందరం కలిసి అడ్డుకున్నాం. అలాంటిది ఇపుడు ఈ పరిశ్రమ నిర్మాణానికి ఎలా ఒప్పుకుంటాం. అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చి మా గ్రామస్తుల జీవితాలతో ఆడుకోవద్దు అన్నారు. ప్రాణాంతకమైన విష వాయువులు వెలువరించే ఈ ఫార్మా కంపెనీలను గ్రామస్తులంతా వ్యతిరేకిస్తున్నాం. ప్లాంట్ నిర్మాణ పనులు ఆపక పోతే గ్రామస్థులం ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధిర సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీను, గోపి, వెంకటేశ్వర్లు, వేణు, బాలాజీ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం గుట్టు రట్టు...!

### ఇరువురికి దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం ఇచ్చిన వైనం...!

ప్రభాతవార్త మిర్యాలగూడ;

ఓ రాజకీయనేతకు ఓవివాహిత మహిళకు గత కొన్నాళ్లుగా కొనసాగుతున్న అక్రమ సంబంధ వ్యవహారాన్ని ఓ భర్త గుట్టు రట్టు చేశాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి వెలుగు చూసింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అడవిదేవులపల్లికి చెందిన ఓపొలిటీషియన్‌తో ఒవ్యక్తి భార్య అక్రమ సంబంధం పెట్టుకుంది. నాలుగేళ్లుగా వీరి వ్యవహారం నడుస్తోంది. అయితే వీరి వ్యవహారాన్ని ఇప్పటికే గుర్తించిన భర్త తీరు మార్చుకోవాలని భార్యను హెచ్చరించాడు. అయితే భర్తను చంపేందుకు ప్లాన్ చేశారు. ఇదే విషయంపై పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ కూడా ఇచ్చాడు భర్త. కానీ, అతనిపై పోలీసులు రివర్స్ కేసు పెట్టి 20రోజులు జైల్లో ఉంచారని బాధిత భర్త ఆవేదన వ్యక్తం చేశారు. కాగా వీరిద్దరినీ భర్త రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. భర్త భార్య, ప్రియుడిపై దాడి చేసిన విషయం వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.




## గోగువారిగూడెంలో నేటి నుంచి విగ్రహ ప్రతిష్ట పూజలు

మిర్యాలగూడరూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఈనెల 26 నుంచి మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో శ్రీముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలు ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం విగ్రహ జీవ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ ఆహ్వాన శుభ్రపత్రికలు విడుదల చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో శ్రీ కనకదుర్గా, మహాలక్ష్మి,మహాసరస్వతి, గణపతి, సుబ్రమణ్యేశ్వర, నవగ్రహ సహిత శ్రీముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మశ్రీ తాటిపాముల నరసింహమూర్తి, పుల్లాభట్ల శివరామశర్మల అధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అనంతరం 29న వైభవంగా విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రతిష్ట పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల దీపాలతో అందంగా అలంకరించగా గ్రామంలో పండుగ శోభ నెలకొంది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెద్దపూర, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

జడ్పీహెచ్ఎస్ పెద్దపూరలో 1995–96 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్‌లో నాటి గురువులు కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సీతారామశర్మ, కర్నాటి వెంకటరెడ్డి,



సీతకళ్యాణి, రామ్‌రెడ్డి, కంచర్ల సైదిరెడ్డిలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థులు ఏడుకొండల్, వెంకట్, శ్రీరాములు, రాము, రవీందర్‌రెడ్డి, శ్రీను, లక్ష్మణ్, సత్యనారాయణ, ఆర్.శ్రీను, జ్యోతి, స్వప్న, మమత, శారద, పూలమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన కొండమల్లేపల్లి మండల పరిధిలోని కారోబార్‌తండాలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారోబార్‌తండాకు చెందిన నేనావత్ కమ్లీ(42) సాయంత్రం సమయంలో రోజువారిగా పొలం పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా గాలిదుమారానికి 11కెవి విద్యుత్ వైర్లు తెగిపడి పొలంలో వేలాడుతూ నడిచి వెళ్తున్న కమ్లీ ముఖానికి తగిలి కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే చనిపోయిందని తెలిపారు. కమ్లీ భర్త నేనావత్ హేమ్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుతో 317 జీవో ఉద్యోగుల సమస్యల పరిష్కారం

### సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :



317 జీవో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు పట్ల టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉపసంఘం ఏర్పాటులో ప్రత్యేక చొరవ చూపిన సిఎం రేవంత్‌రెడ్డికి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జీవో 317 అమలు జరిపిన ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు లను జీవో 292 ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. 317 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన మంత్రి సంఘం ఉపసంఘం ను టీఎన్జీవోస్ ఉద్యోగుల సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. 2018 లో వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కేటాయింపు కోసం 2021 డిసెంబర్, 6న జీవో నెం. 317 విడుదల చేసి ఏకపక్షంగా మార్గదర్శకాలు విడుదల చేయడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని పోలు రాజు ఆవేదన చెందారు. క్యాడర్ లో జూనియర్ అయినందుకే స్వంత జిల్లాలను వదిలి వేరే జిల్లాలకు బదిలీ అయ్యారు. పూర్వపు సర్వీసు నష్టపోయి అంతర్ జిల్లా బదిలీ ద్వారా వచ్చిన బదిలీ ద్వారా వచ్చిన భార్యా భర్తలు తిరిగి వేరు చేయబడ్డారని, నిబంధనల మేరకు భార్యా భర్తలను ఒకే జిల్లాకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారని పేర్కొన్నారు. స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకు న్యాయం చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా టీఎన్జీవోస్, టీజీఓ, యుటిఎఫ్, పీఆర్టీయు, ఎస్టీయు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల పక్షాన సమస్యలను వివరించగా వారు సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటే ప్రత్యేక కమిటీ వేసి పరిష్కరిస్తామని అన్నారని వివరించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారని రాజు తెలిపారు. 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలు మంత్రి వర్గ ఉపసంఘం ద్వారా పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి ఉప సంఘం ముందుగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేపి వారి సమస్యలు విని సలహా సూచనలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు కోరారు.

## కృష్ణవేణి పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త




ప్రతిభకు నిదర్శనంగా విద్యార్థుల భవిష్యత్‌కు నాణ్యమైన విద్యనందిస్తున్న క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో 4వ పటాలము మామునూరు క్యాంపులో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ వైస్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయి భవిష్యత్‌కు తొలిమెట్టు పదో తరగతి అని, ఉన్నత చదువులతో తమ ఆశయాలను సాధిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా కష్టేఫలి అనే మాటకు నిర్వచనంగా విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతో పాటు చదువు నేర్పించిన గురువులకు అలాగే ఉన్నత శ్రేణులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సూచించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పి.కళ్యాణ్ రామ్, స్కూల్ ప్రిన్సిపాల్ బి.సత్యనారాయణ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర విజయవంతానికి కృషిచేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య

ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :




ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పిలువబడే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2024 విజయవంతానికి కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజకు, ఎస్పీ శబరీష్‌కు, అన్ని శాఖల ఉన్నతాధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ సిబ్బందికి, ఆర్టీసీ ఉద్యోగులకు, సహాయ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్యలు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే జాతర నిర్వహణకు సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క చొరవతో రూ. 110 కోట్లు నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత నెల రోజులుగా ఉద్యోగులు రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిశలు శ్రమించి జాతర విజయవంతానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులుగా తమ వంతు పాత్ర నిర్వహిస్తారని పోలు రాజు, మేడి చైతన్య పేర్కొన్నారు.

## రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నం

కేసముద్రం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) పేరును కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు వాడుకుంటూ రాజకీయ పార్టీలకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండి అశోక్‌ముదిరాజ్ ఆరోపించారు. కేసముద్రంలోని మెపా డివిజన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో అనేక సంవత్సరాల నుండి ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్న మెపా ఏనాడు కూడా రాజకీయ నాయకులకు, పార్టీలకు అమ్ముడుపోదన్నారు. ఈ ప్రయత్నాలకు పాల్పడుతున్న జాతి ద్రోహులను ముదిరాజ్ బిడ్డలు తరిమికొట్టాలన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది రాజకీయ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి స్వప్రయోజనం పొందుతున్నారని ఆరోపించారు. డివిజన్‌లో మెపాను మరింత బలోపేతం చేస్తామని, మెపా ఎప్పుడైనా జాతి అభివృద్ధి కొరకు మాత్రమే పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సింగని మహేష్, రాష్ట్ర నాయకుడు చిరుత వెంకటేశ్వర్లు, మండల నాయకులు నారబోయిన రమేష్, కొండా సురేష్, గుండ్రపల్లి శ్రీను పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నర్సింపహులపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములవంచ శివారు ఆకేరువాగు పరిసరాల్లో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం

### ఐజెయు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండీ. షఫీ

### ఐజెయు ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా బేతి సతీష్

ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :




తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా ప్రజాపక్షం న్యూస్ పేపర్ సంపాదకులు కె. శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన నియామకం పట్ల ఐజెయు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ. షఫీ, ఉపాధ్యక్షుడు బేతి సతీష్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో జర్నలిస్టులకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం అన్యాయం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం జరుగుతుందని వారు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వీరితో పాటు ఐజేయు జిల్లా నాయకులు కొండం రవీందర్, గంపల శివ, వాసు, జాలిగం శ్రీనివాస్, బైకాని నటరాజు, చంచు రమేష్, కేతిరి భిక్షపతి, ఒద్దుల మురళి, ఎనగందుల శంకర్, కొమురయ్య తదితరులు ఉన్నారు.

## రామప్పను సందర్శించిన హైకోర్టు జడ్జి



ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

ప్రపంచ ప్రసిద్ధిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు, భూపాలపల్లి జిల్లాల జడ్జీలు, లాయర్లు వినయ్ కుమార్, వేణు గోపాలాచారి, రవీందర్, తహసీల్దార్ వీరభద్రం, ఎస్సై చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో వరంగల్ వైద్యులు సేవలు

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఆసియాలోనే అతిపెద్ద వనజాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేడారం జాతరలో భక్తులకు వరంగల్ ఐఎంఏ వైద్య బృందంతో పాటు అనేక మంది డాక్టర్లు జాతరకు వచ్చిన భక్తులకు వైద్యచికిత్సలు అందించారు. ఎంజీఎం రిటైర్డు డాక్టర్ బందెల మోహన్‌రావు, గంగ హస్పిటల్ చైర్మన్ శ్రవన్ కుమార్, పలువురు డాక్టర్లు, వరంగల్ ఐఎంఏ వైద్య బృందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండలానికి లిఫ్టు సౌకర్యం



మోతె,25ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో మోతె మండలానికి 450 కోట్ల వ్యయంతో లిఫ్టు సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని రాంపురం తండా గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యపడవద్దని అన్నారు.వచ్చే యాసంగిలోపు లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి ఉంటుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ నుండి లిఫ్టు ఏర్పాటు చేసి మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు తాగు,సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బహుజన ప్రథమ మహాసభను జయప్రదం చేయాలి

మఠంపల్లి ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

బహుజన తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బహుజన మొదటి మహాసభను జయప్రదం చేయాలని యాదవ సంఘహక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ మండ్ర మల్లయ్య యాదవ్, బహుజన మహాసభ రాష్ట్ర నాయకుడు బత్తుల వెంకన్నలు కోరారు. ఆదివారం మండలకేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల నాయకులు మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ, బహుజనుల మహాసభను జయంప్రదం చేయాలని వారు కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బహుజనులకు అన్యాయం జరుగుతుందని ఈ దేశంలో, రాష్ట్రంలో వర్గ పరిణామం, వర్గ వ్యవస్థను నిర్దేశిస్తున్న కుల వ్యవస్థ కొనసాగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బహుజనులను ఏకం చేసేందుకు ఈ మ హాసభలు దోహదపడతాయని వారన్నారు. ఈ



కార్యక్రమంలో నారబోయిన వెంకట్ యాదవ్, బుడిగ మల్లేశ్ యాదవ్, కంబాలపల్లి శ్రీనివాస్, బాణోతు బాబునా యక్, వెంకట్ యాదవ్, భిక్షంనాయక్, చందర్‌రావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా ప్రభ బండ్ల ఊరేగింపు

## చీదేళ్ల జాతరలో పోటెత్తిన భక్తులు

పెన్‌పహాడ్,25ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండలంలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా రెండవరోజు గ్రామంలో ప్రభ బండ్ల ఊరేగింపు ఆలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ బ్రహ్మోత్సవాలను నిర్వహించారు.గ్రామంలో జాతర సందర్భంగా ప్రతి ఇంటికి ఒక ప్రభబండి చొప్పున గ్రామంలో పురవీధులగుండా భాజా భజంత్రీల నడుమ కోలా ట బృందాలచే అందంగా అలంకరించిన ప్రభలను ఊరేగింపు నిర్వహించి ఆలయం వద్దకు చేరుకున్నారు.అంతకుమందుస్వామివార్ల విగ్రహాలను పురోహితులు వేదమంత్రాల నడుమ ఆలయంలో ప్రవేశ పెట్టారు.ప్రభల బండ్ల ప్రదర్శన చూడటానికి విచ్చేసి వచ్చిన భక్తులు,బంధుమిత్రుల రాకతో జాతర పోటెత్తింది,గ్రామంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలు,పరిసర మండలాల్లోని గ్రామాలు,ఉమ్మడి నల్లగొండజిల్లా నలుమూలలనుండి విచ్చేసిన భక్తులు ఊరేగింపును వీక్షించారు. నేటినుండి ఈ జాతర ఈ నెల 29 వరకు ఇంకా ఆకర్షణగా జరుగనుంది.ప్రతి రోజు వివిధ సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ మోదుగుల నర్సిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి,వి పిసి ఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజి సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, మాజి పిఎసిఎస్ డైరెక్టర్ వరికల్లు శ్రీనివాస్, ఎల్లె వెంకటరెడ్డి,రాంబాబు గౌడ్, బిజిగా గోపి, గుర్రం అమృతరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, మడ్డి అంజిబాబు, రాజశేఖర్‌రెడ్డి, కీర్తి వెంకట్రావు, ఎలమంచయ్య,నాగరాజు, పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు

## గత ఏడాదికంటే స్వల్పంగా పెరిగిన ఆదాయం

పెన్‌పహాడ్,25ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన కొండల మధ్య వెలసిన వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించగా, శనివారంతో ముగిసింది.కాగా ఆదివారం ఆలయం వద్ద హుండీ లెక్కింపును చైర్మన్ నాతాల వెంకటరెడ్డి మాజి సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ సంవత్సరం భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ఆదాయం 3లక్షల 48 వేల రూపాయలురాగా, గత సంవత్సరం 3లక్షల 36వేల 960 రూపాయలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం హుండీ ఆదాయం స్వల్పంగా పెరిగినట్లు వెల్లడించారు. కానుకలను సమర్పించిన ప్రతి ఒక్క భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గుడి పూజారి కృష్ణంరాజు, మాజి ఉప సర్పంచ్ బేగం జాన్,బండి మధుసూదన్‌రెడ్డి, బెల్లకొండ శ్రీరాములు,బండి రవీందర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి రామచంద్రు, బండి శ్రీరాంరెడ్డి, వట్టికూటి నాగయ్య, బచ్చలకూరి జానయ్య, బాదరబోయిన వెంకన్న, బండి సుదాకర్‌రెడ్డి, బండి ప్రభాకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.






# తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి

తుంగతుర్తి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):



తుంగతుర్తి నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవులకు తీవ్ర పోటీ ఉన్నట్లు వంటి తరుణంలో ఒక పక్క మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మరొక పక్క జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చూపెట్టిన నాయకులకు చైర్మన్ పదవులు ఇవ్వడంలో స్థానిక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు నల్లేరు మీద నడకలా జరిగింది. తీవ్ర ఉత్కంఠ జరిగిన పరిణామంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి అనుచరుడైన పాలకుర్తి రాజయ్య, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ నూతనకల్ మండలానికి చెందిన ఉద్యమ నాయకుడు మల్లారెడ్డి కుమారుడైన గిరిధర్‌రెడ్డికి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో అవకాశం రావడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కాంగ్రెస్ నాయకులు, ఉద్యమ నాయకులు మేదావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

మేళ్లచెరువు ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం రాత్రి నేర్నకంటి వీరగోపయ్య (33)ను అతని భార్య వీరకుమారి ఆమె ప్రియుడితో కలిసి భర్త వీరగోపయ్యను హత్యచేసి మా మూలుగానే చనిపోయినట్లుగా చిత్రీకరించారు. ఆదివారం ఉదయం కుటుంబసభ్యులు, బంధుమిత్రులు వీరగోపయ్య మృతదేహాన్ని పరిశీలించగా గాయాలతో చనిపోయినట్లుగా అర్థమైంది. మృతుని బంధుమిత్రులు గట్టిగా భార్య వీరకుమారిని విచారించగా ప్రియుడితో కలిసి ఆమే భర్తను చంపినట్లుగా అందరి సమక్షంలో తెలియజేసింది. మృతుని అక్క రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# ఎమ్మార్పిఎస్ సదస్సును జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్,25ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



ఈ నెల 27న సూర్యాపేట జిల్లాలో పద్మశాలి భవన్‌లో జరిగే ఎమ్మార్పిఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు కత్తి రవీందర్,దుబ్బాక రమేష్‌లు కోరారు.ఆదివారం ఈ సదస్సుకు సంబందించిన పోస్టర్‌ను స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద విడుదల చేసి మాట్లాడుతూ తమతోపాటు మల్లేష్ మరికొందరు నాయకులు గతంలో వంగపల్లి శ్రీను నాయకత్వంలో పని చేశామని ,ఆయన నాయకత్వాన్ని బహిష్కరించి ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ జిల్లా సదస్సుకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న విచ్చేస్తున్నారని, మాదిగలు,మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు, కార్యకర్తలు మహిళలు, విద్యార్థులు అధికంగా తరలి వచ్చి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మీసాల లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుంది

## -ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

*వలిగొండ,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత గల, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో మెరుగైన విద్య అందుతుందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. గత ప్రభుత్వంలో కాకుండా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయానికి మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. వలిగొండ పట్టణంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు మా కుటుంబం 5 ఎకరాల స్థలాన్ని గతంలోనే అందించిందని, నా వంతుగా ప్రస్తుతం రూ.10లక్షలు మౌళిక వసతుల కల్పనకు ఈ సభా వేదిక మీదుగా ప్రకటిస్తున్నానని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి విద్యావంతులుగా ఎదిగేందుకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కలిగి, విశాలమైన తరగతి గదులు, గ్రౌండ్‌తో పాటు విద్యావంతులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం కూడా అందించాలని పాఠశాల నిర్మాణ దాత పైళ్ళ మల్లారెడ్డి, సాధనలకు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించి మెరుగైన విద్య అందేవిధంగా చూస్తానని, అందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకం చేపట్టి ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వం విద్యా అందిస్తామని అన్నారు. ఇదే పాఠశాలలో చదివి, ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా విద్యనందిస్తూ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్న సుంకోజు భాస్కర్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమోంటోలను అందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమా బాలనర్సింహా, ఎంపీటీసీలు పలుసం, రమేష్, కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల బాగ్యమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఐటీ వరంగల్ డా.కే.హరిప్రసాద్, ప్రజాకవి కే.శ్రీను, ఎంఈవో శ్రీధర్, ఎస్సై మహేందర్, ఎఫ్ఎస్‌సీపీ అధ్యక్షుడు కొండూరు బాలరాజు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాతగుట్టలో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

## -అత్యంత వైభవంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు

*యాదగిరిగుట్ట,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



ఆదివారం ఉదయం యాదాద్రి పాత గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం మూలవరులకు, ఉత్సవమూర్తులకు అష్టోత్తరశతగటాభిషేకం నిర్వహిించారు. ఈ సందర్భంగా అష్టోత్తరశతఘటాభిషేకం విశిష్టతను వివరించారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములలో అష్టోత్తర శతఘటాభిషేకము మహోత్సవంలో భాగంగా 108 కలశములలో వివిధ ఆదివాస దేవత్వాసరూప తీర్థములతో, పంచామృతములతో, ఎలా, లవంగ, ఘనసార సుగంధ తీర్థరాజములతో శ్రీ స్వామి వారి అమ్మవారలను అభిషేకిస్తారని పేర్కొన్నారు. సృష్టిలోని సమస్త ఫలములు, పుష్పములు, రసములు, జలములు, భగవత్ ప్రీతకరములై ఉన్నందున, భగవత్ సమర్పణ బుద్ధితో భక్తిశ్రద్ధలతో ఈ వేడుక నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పాంచరాత్రాగమరీత్యా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిరవ్వహణాధికారి ఎం.రావ ఎకృష్ణరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వ హణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.



# రాజాపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## -54 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాలలో గురువులతో మరోసారి ఆశీర్వాదం

*రాజాపేట,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం 1969-70 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. 54 సంవత్సరాల తర్వాత పదవ తరగతి విద్యార్థులు అదే పాఠశాలలో కలిసి ఉదయం సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. చదువుకున్న సమయంలో వివరాలను గుర్తు చేసుకుంటూ గత స్మృతులను నెమ్మరవేసుకున్నారు. విద్య నేర్పిన గురువులు బంధువుల శేషారెడ్డి, రేపల్లి కృష్ణమూర్తి, పుల్లయ్యలను శాలువా, పూలమాల జ్ఞాపకతో సత్కరించి, ఆశీర్వాదం పొందారు. 35 మందిలో 34 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. మృతి చెందిన పూర్వ విద్యార్థులు, గురువులకు స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మొదటగా గురువులకు పువ్వులు చెల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. శ్రీ సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి సంతోషంగా గడుపుకుంటూ అందరూ కలిసి భోజనాలు చేశారు. బల్ల దామోదర్ స్వాగతోపన్యాసం పలకగా, పగడాల గణేష్ దంపతులు పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, బిల్ల రాములు, చంద్రమౌళి, సోమసాని సిద్ధయ్య, నంగునూరి రాజ, ముక్క సిద్దయ్య, పాసికంటి జయమ్మ, పుట్ట దశరథ, మాశెట్ట కృష్ణమూర్తి, రేపాక లక్ష్మీనారాయణ, లింగాల బుచ్చయ్య, ఠాగూర్ నర్సింగ్ భాన్సింగ్, బెడిద అమరేశ్వరి, తంగళ్ళపల్లి పాండురంగా చారి, సయ్యద్ ఖాతీజా ఖాతూన్, తత్తరి యాదగిరి, రాపోల్ మోహన్ రెడ్డి, పంపరి సత్యనారాయణ, కానుగంటి రంగమ్మ, చాడ మల్లారెడ్డి, ఆర్.లక్ష్మీకాంతరెడ్డి, ఊట్కూరి రామ నరసయ్య, బల్ల భాగ్యమ్మ, రాపోలు సత్యారెడ్డి, గజ్జల ప్రసన్న, ఏక్కలదేవి జ్ఞానేశ్వర్, రాపోలు మహేందర్ రెడ్డి, మంచాల బాలయ్య, బిర్రు సదానందం, బల్ల దామోదర్, ప్యాట ఆగయ్య, రాపోలు రాజిరెడ్డి, లెక్కల మాధవరెడ్డి, ఎల్లోజు నరసింహాచారి, పగడాల గణేష్ తదితరులు పాల్గొన్నారు. వందన సమర్పణ సిద్దయ్య నిర్వహించగా, జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.




# రేణికుంటలో మహా గణపతి హోమం

*రాజాపేట,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాజాపేట మండలం రేణికుంట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆయలంలో పద్మ బ్రాహ్మణులు చెడిదీపు కృష్ణ పంతులు ఆలయ అర్చకులు రేగొండ పాండురంగం ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి, గాయత్రి హోమం నిర్వహించారు. రంగ నవీన్ దంపతులు, బొద్దుల చక్రపాణి దంపతులు, బూర్గు శేఖర్ రెడ్డి దంపతులు, బొద్దుల బాలస్వామి దంపతులు, నాగపురి సదానందం దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా భూక్య శ్రీనివాస్

*రాజాపేట,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*



రాజాపేటకు చెందిన భూక్య శ్రీనివాస్ బీజేపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయ సెక్రటరీ బి.ఉమాశంకర్ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం భూక్య శ్రీనివాస్‌ను బీజేపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. పార్టీలో తనకిచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతారామచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవం



**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు స్వయంవ్యక్త శ్రీసీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఆదివారం తెల్లవారుజామున కన్నుల పండువగా వైభవంగా జరిగింది. యాజ్ఞీకులు వేదాంతం మోహనాచార్యుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధునినర్సింహాచార్యులు ఆధ్వర్యంలో సకల దేవతల మధ్య సీతారామచంద్రస్వామి, సీతా



అమ్మవారికి మాంగళ్యధారణ చేశారు. వేదపండితుల మంత్రోచ్చరణలు, జై శ్రీమన్నారాయణ, జై శ్రీరాంఅంటూ భక్తులు చేసిన హరినామ స్మరణలతో పరిసరాలు మార్మోగాయి. దేవాదాయశాఖ తరుపున ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవపుణ్యాహవచన వంటి క్రతువులు విశేషంగా అలరించాయి. ముహుర్త సమయానికి జీలకర్రను స్వామి అమ్మవార్ల శిరస్సున అర్చకస్వాములు అలంకరింపజేశారు. కంకణధారణచేసి మాంగల్య సూత్రాన్ని అమ్మవారికి అలంకరింపజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళావేదికపై రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘంవారు డ్యాన్స్ బేబి డ్యాన్స్, గీతా గోవిందం, అన్నమయ్య భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీసీతారామచంద్రస్వామివారి అన్నదాన కమిటి వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు దామోదరాచార్యులు, రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, రంగభట్టరాచార్యులు, కృష్ణమోహన్,కోటా సూర్యప్రకాశరావు, గుండా రమేష్, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, సీత, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# వైభవంగా శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

**మేళ్లచెరువు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండలంలోని కందిబండ గ్రామంలో వేంచేసియున్న శ్రీభూనీళ శ్రీచెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి 2గం.వరకు స్వామివారి, అమ్మవారికళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతిస్వామి అర్చనలు, పుణ్యాహవచనం , ఎదుర్కోళ్ల ఉత్సవం, జిలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, గుడిసేవలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ పొనగండ్ల రాంరెడ్డితో పాటు వేదపండితులు, ధర్మకర్తలు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్, ఐఎన్‌టియుసి సభ్యులు దడిగల పిచ్చయ్య ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ పిచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఐఎన్‌టియుసి కార్మికుల తరుపున రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడు ఐఎన్‌టియుసి అండగా ఉంటుందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పేద కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, జిల్లా నాయకులు చింతకాయల రాము, సలికంటి జానయ్య, మేకపోతుల వీరబాబు, కాకిలేటి సుబ్బారావు, అమరబోయిన ప్రసాద్, ముత్యాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డిని నియామకం పట్ల హుజూర్‌నగర్ టియుడబ్ల్యుజె ఐజెయు కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టులందరికీ న్యాయం చేకూరనుందని అన్నారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్‌కార్డులతోపాటు ఇల్లు, ఇళ్ల స్థలాలపై శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులకుసముచితమైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాసాచారి, ధేనుమకొండ శేషంరాజు, దేవరం రాంరెడ్డి, పిల్లలమర్రి శ్రీను, కీతా రామనాథం, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, షేక్ నాగుల్‌మీరా, జానీపాషా, ఇటిమల రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రశ్నాపత్రాల లీకేజీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

## బిఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాలలో తప్పులతో లీకేజీతోపాటు అనేక పొరపాట్లతో విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకున్నది. అటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బిఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ కోరారు. ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించిన నియోజకవర్గ బిఎస్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ ఏ విధంగా ముందుకువెళ్లాలనే అంశాలను కార్యకర్తలకు సూచనలు చేశారు. కళాశాలలో, పాఠశాలలో అధిక ఫీజుల వసూళ్లు అరికట్టాలని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం ఎమ్మెల్సీ ఓట్లు 12,085 ఉంటే అందులో 8,270 పురుషులు, 3,215 మహిళలవి ఉన్నాయని, అదేవిధంగా నియోజకవర్గ ఓట్లు ఇప్పటి వరకు పురుషులవి1.21.523, మహిళలవి 1,28,709, ఇతరులు 17 మొత్తం 2,50,249 ఓట్లు ఉన్నాయన్నారు. ప్రైవేట్ కళాశాలలకు పోతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, అగ్రవర్ణ పేద పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రైవేట్ కళాశాలలో ఫీజులు చెల్లించలేదని హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడం చేస్తే మాత్రం సహించమన్నారు. అనంతరం హుజూర్‌నగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా నందిగామ గోవిందు, ఉపాధ్యక్షులుగా అమరారపు వెంకటేష్, కోశాధికారిగా మేరీగ మట్టపల్లి, కార్యదర్శులుగా తక్కెళ్ల నాగార్జున, అమరారపు సతీష్, కన్వీనర్ పోలె వెంకటేశ్వర్లు, మహిళ కన్వీనర్ యడవెల్లి కృష్ణవేణిలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్ అంబేద్కర్, జిల్లా మహిళ కన్వీనర్ వెంపటి నాగమణి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగ ఉపేందర్, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దపంగసురేష్‌బాబు, విజయ్, శ్రీనివాస్, సలామన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేరేడుచర్లటౌన్ ఫిబవరి 25 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణపరిధిలోని అంజలీ స్కూల్ ప్రాంతంలో ఈనెల 26న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. అంజలీస్కూల్ సమీపంలో గల ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా సాయంత్రం 3 గం.నుండి 6 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అలాగే తెలగరామయ్యగూడెం 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10గం.నుండి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల టియుడబ్ల్యుజె గ్రామీణ ప్రాంత విలేకరుల రాష్ట్ర కమిటి సభ్యుడు దొంతి రెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, జిల్లా ఉపాధ్యక్షులు టిఎన్.స్వామి, ముచ్చర్ల గోపాలకృష్ణ, అలక సైదిరెడ్డి, ఈగ శ్రీనివాసరావు, సభ్యులు చామకూరి వీరయ్య, బుడిగ శంకర్‌లు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి నియామకంతో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన వారందరికీ అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులందరు ఐకమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇస్తాలపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల1986-87 సంవత్సరం 7వ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు సాగి అప్పారావు, సిహెచ్ రామనాథం, జి.సుధాకర్‌రెడ్డి, జి.పుల్లయ్య, కె.సత్తిరెడ్డి,విద్యార్థులు తూడి వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్‌రావు,ఇరుగు ముత్తయ్య, పుప్పాల వెంకన్న, పి.కృష్ణమాచారి, పి.నాగేశ్వర్‌రావు, ఎండి హుస్సేన్,తోట వెంకటనారాయణ,తోట వెంకన్న ,ఏపేంద్ర,రాధిక, అండమ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ మిస్ట్ కాల్ ఉద్యమానికి మద్దతు

*నాగారం,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*

రాహుల్ గాంధీ తలపెట్టిన మిస్డ్ కాల్ ఉద్యమానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యలమకంటి సోమయ్య మద్దతు తెలిపారు. ఆదివారం వర్ధమానుకోట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మిస్డ్ కాల్ ఉద్యమానికి మద్దతు తెలిపి మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న మతతత్వ పార్టీ బీజేపీ ప్రభుత్వం అగ్ని వీర్ నియామకాల వల్ల భారతీయ యువకుల జీవితాలతో చెలగాటమాడుతూ యువత జీవితాలను ఆగం చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం ఉద్యమం చేపట్టిన 9999812024 నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కలి నరేష్, బుర్ర నరేష్, గంట మహేందర్, ఉయ్యాల కర్ణాకర్, గంట నవీన్, హరీష్, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గురజాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*శాలిగౌరారం,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*

శాలిగౌరారం మండలం గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. దాదాపు 30 ఏళ్ల తరువాత వారు కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకున్నారు. గత స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సంతోషపడ్డారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన అప్పటి గురువులు మారం సంతోష్ రెడ్డి, చిక్కు చంద్రమౌళి, యాదగిరి, పోషణాచారి, కుర్రె యాదగిరి, ఇంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మారోజు వెంకటాచారిలను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమోటోలు అందజేశారు. అందరూ కలిసి సహా పంక్తి భోజనం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు కందుకూరి శ్రీనివాసాచారి, వెంపటి హన్మంత్, కుర్రె నర్సింహా రాజు, ఒగోటి కృష్ణ, కోక మల్లయ్య, గౌతమ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.



# కరాటే బెల్టుల ప్రధానోత్సవం

*మోత్కూర్,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*

ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరనలో స్టాండర్ట్ సిటూరియో కరాటే ఇంటర్నేషనల్ డు ఆధ్వర్యంలో బెల్టు టెస్టులు నిర్వహించారు. ఈ పోటీలకు స్టాండర్ట్ సిటూరియో కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు హాజరైయ్యారు. అనంతరం కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులు నిర్వహించి బెల్ట్‌లను ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బి.రవీందర్ రెడ్డి, సీనియర్ కరాటే మాస్టర్ అన్నపు వెంకట్, సుల్తాన్ అంజయ్య, సీనియర్ స్టూడెంట్ బుర్ర సంతు, భువనగిరి మాస్టర్ మచ్చేందర్ పాల్గొని బెల్టులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.



## లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

## నిర్వహించిన తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు

*తుంగతుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

అర్వపల్లి లక్ష్మీనర్సింహ స్వామి సన్నిధిలో కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై రూ.51వేల నగదు చెల్లించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదానంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే కల్యాణ మహోత్సవానికి మావంతు సహకారంగా స్వామి వారి దేవాలయం అభివృద్ధికి అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడు చల్లగా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహరాజ్, రాగి అనిల్, మోర భిక్షం, వగలగని సుదర్శన్, తల్లడ కేదారి శ్రీనివాస్, గుండగాని రాము, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

*తుంగతుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:*

అర్వపల్లి జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు టీవీఎస్‌ను ఢీకొట్టడంతో మహిళకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన చంటి భిక్షం అతను భార్య లక్ష్మమ్మ ఇద్దరు రోజు ఉదయం టీవీఎస్ వెహికిల్‌పై గ్రామం నుండి సూర్యాపేటకు వెళ్లుతుండగా అటు వైపుగా వస్తున్న గుర్తు తెలియని కారు టీవీఎస్‌ను ఢీకొనడంతో మహిళ లక్ష్మమ్మ కాలు విరగడంతో తల మీద తీవ్ర గాయం కావడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## తుంగతుర్తి వార్త

# సీసీ రోడ్డు పనుల ప్రారంభం

*తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని సపావత్‌తండా ఎన్‌అర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను పీసీసీ రాష్ట్ర డెలిగేట్ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మారుమూలతండాలన్నీ సస్యశ్యామలంగా, సుందరంగా చేయాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శివాజీనాయక్, మండల నాయకులు బిక్కునాయక్, హచ్చునాయక్, కొండల్, నాగేందర్‌నాయక్, శౌరీనాయక్, బిచ్యాలునాయక్, భద్రినాయక్, సూరానాయక్, ఉంగరాల శ్రీను, నాగిరెడ్డి, బీమా, ముని, స్వామి, నెహ్రూ, జామ్లా, పరమేష్, రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియమించడం పట్ల హర్షం

### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతల వెల్లువ

*మోత్కూర్,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసి కే.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోత్కూర్ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. మోత్కూర్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కాగితాల నర్సిరెడ్డి, అధ్యక్షుడు ఎస్.ఎన్.చారి, ప్రధాన కార్యదర్శి మోత్కూర్ ప్రదీప్ శర్మ, అక్రిడేషన్ జిల్లా సభ్యులు ఎలిమినేటి జాంగిర్ మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 50 సంవత్సరాలుగా పాత్రికేయులుగా, ఐజేయు సభ్యులుగా రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించిన శ్రీనివాస్ రెడ్డిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ విలేకరులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని, వాటిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రమేష్ గౌడ్, దబిడ సోంబాబు, కూరెళ్ళ వెంకటేష్, పంగ నర్సింగరావు, సైమన్ గుంటి ఐలయ్య, షాకీరు శ్రీహరి, మాశెట్టి వెంకన్న, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# ఆజాత శత్రువుకు అరుదైన గౌరవం

## – అధికారికంగా నిర్వహించనున్న మాజీస్పీకర్ శ్రీపాదరావు జయంతి దేడుకలు

**మంథని - ప్రభాతవార్త**

దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2 న అధికారికంగా నిర్వహించనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంథని ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు విజయం సాధించి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా వ్యవహరించి అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ ఆజాత శత్రువుగా పేరుతెచ్చుకున్న శ్రీపాద రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నివాళులు ఆర్పించనున్నది. మంథని నియోజకవర్గం అబివృద్ధిక ఎనలేని కృషిచేసిన శ్రీపాదరావు హాయాంలో మారుమూల ప్రాంతాలను కలిపి రింగ్రోడ్డు నిర్మాణానికి అడుగులు పడ్డాయి. మంథని కంప్యూటర్ శిక్షణా కేంద్రంతో పాటు ప్రభుత్వ సంగీత పాఠశాలను, మంథనిలో బస్డిపోను ఏర్పాటు చేయటంలో శ్రీపాదరావు కృషిచేశారు. అందరి వాడులా పేరు సంపాదించుకున్న శ్రీపాదరావు ది మంథని నియోజవర్గంలోని దన్వాడ గ్రామం తొలుగ గ్రామ సర్పంచ్గా ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్గా చేసిన అనంతరం పివి నరసింహారావు మంథని



ఎమ్మెల్యేగా చేసిన అనంతరం ఆయన స్థానాన్ని శ్రీపాదరావు 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై భర్తీచేశారు. తరువాత జరిగిన 1984, 1989లో ఆయన వరుసగా ఎమెమ్మెల్యేగా విజయం సాధించారు. 1999లో అనుకోని సంఘటనలో శ్రీపాదరావును ఆనాటి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ కాల్చిచంపారు. ప్రజల మద్యనే ప్రజల కోసం ప్రాణాలు విడిచిన శ్రీపాదరావు సంఘటన ఆకాలంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. పీపుల్స్ వార్ నక్సల్స్కు వ్యతిరేకంగా మంథని నియోజవర్గం అంతా ప్రజలు స్వచ్ఛందంగా నిరసనలు తెలుపటంతో పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ తొలిసారిగా వారు ప్రజలకు శ్రీపాదరావు కుటుంబానికి క్షమాపణలు కోరారు. శ్రీపాదరావు మరణం కూడ పీపుల్స్ వార్ గ్రూప్లో పెద్ద చర్చజరగటం విశేషం. ప్రజా ప్రతినిధిని హతమార్చిన తరువాత బహిరంగంగా పోరపాటుజరిగిందని పేర్కొనటం ఒక్క శ్రీపాదరావు విషయంలోనే జరిగింది. శ్రీపాదరావు తనయుడు దుద్దిళ్ల శ్రీధర్బాబు ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రిగా రాష్ట్రంలో కీలక భాద్యతలు నిర్వహిస్తున్న తరుణంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర వ్వహించటం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడ సంతోషంగా ఉన్నారు. తమ ప్రియతమ నాయకుడు ఆజాత శత్రువు శ్రీపాదరావు జయంతి ప్రభుత్వం పక్షాన అధికారికంగా నిర్వహించటం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మత్సకారులకు అబివృద్ధికి కొత్త పథకాలు అమలు చేయండి



– కేంద్ర మంత్రి రూపాలకు వినతి పత్రం అందించిన క్రాంతి

**మంథని - ప్రభాతవార్త:** మత్సకారుల అభివృద్ధికి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వార కొత్త పథకాలను అమలు చేయాలని కోరుతూ పెద్దపల్లి మత్సశాఖ డైరక్టర్ పోతరవేన క్రాంతికుమార్ కేంద్ర మత్సశాఖ సహాయమంత్రి పురుషోత్తం రూపాలకు ఆదివారం వినతిపత్రం అందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్సకారులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఇన్సురెన్సు బకాయిలు చెల్లించే విధంగా చూడాలని మత్సకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి కేంద్ర ప్రభుత్వం ద్వార సహకారం అందించాలని కోరారు.

## గోదావరిపై వంతెన నిర్మాణంతో మంథని వ్యాపారుల్లో చిగురిస్తున్న ఆశలు

### – పూర్వవైభవంతో కళకళలాడనున్న వ్యాపార సంస్థలు

**మంథని - ప్రభాతవార్త**

మంథని పట్టణశివారులోని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రూ. 125కోట్లు మంజూరు చేయటంతో మంథని వ్యాపారస్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత 10 సంవత్సరాల క్రితం మంథని పట్టణంలోని అన్ని రంగాల వ్యాపారసంస్థలు కళకళలాడాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త జిల్లాల ఏర్పాటుతో మంథని పూర్వ డివిజన్ను రెండు ముక్కలుగా చేసి సగబాగం భూపాలపల్లి జిల్లాలో సగబాగం పెద్దపల్లి జిల్లాలో కలుపటంతో క్రమ క్రమంగా వ్యాపార సంస్థలు డీలా పడ్డాయి. దీనితో పాటు గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా గోదావరినదిలో యేడాది పొడవునా నీరు నిండి ఉండటంతో గోదావరి నది అవతలివైపు ఇవతలివైపు రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో మంథని ప్రాంతానికి ఎక్కుగాగోదావరి అవతలివైపున ఉన్న గ్రామాల ప్రజల వ్యాపార సంబందాలు తెగిపోయాయి. మరోవైపు భూపాలపిల్లి జిల్లా పరిధిలోకి మల్హర్, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాలు వెల్లిపోవటంతో అక్కడి నుండి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు కాని వ్యాపార సంస్థలకు వచ్చే అవవకాశాలు లేకుండా పోయాయి. దీనితో మంథని ప్రాంతంలో వ్యాపార సంస్థలు నష్టాల బారిన పడి చాలా మంది తమ





వ్యాపారాలను మూసివేసుకున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో పాటు కీలకమైన శాఖలను మంథని ఎమ్మెల్యే శ్రీధర్బాబుకు దక్కటంతో మళ్లీ వ్యాపారుల్లో ఆశలు చిగురించాయి. ఈ ప్రాంత వ్యాపారుల కోరిక మేరకు మంథని గోదావరి నదిపైన వంతెన నిర్మాణం చేపట్టే విధంగా నిదులు మంజూరు చేయటంతో తిరిగి మంథని ప్రాంతంలో వ్యాపారాభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయి. వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం కూడ అభివృద్ధి చెందే వీలుంటుదని ప్రజలు బావిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణంతో పాటు మంథని నియోజకవర్గం అంతా గతంలో లాగే కలిసి ఉండే విధంగా మంత్రి శ్రీధర్బాబు చర్యలు తీసుకుంటే మంథని ప్రాంతానికి పూర్వవైభవం రానున్నది.

### వంతెన నిర్మాణంతో మంథనిలో వ్యాపారరంగం అభివృద్ధి చెందుతుంది
### – మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్

మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం చేపట్టాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని వ్యాపారస్థులు అందరు ఆనాటి ఎమ్మెల్యే నేటి మంత్రి శ్రీధర్బాబును కోరగా తమ మాటలను మన్నించి నేడు వంతెన నిర్మాణానికి నిదులు మంజూరు చేసినందుకు మంత్రి శ్రీధర్బాబు మంథని ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గోదావరినదిపైన వంతెన నిర్మాణంతో అవతిపక్కన ఉన్న గ్రామాల ప్రజలు గతంలో లాగా మంథనితో వ్యాపార సంబంధాలను కొనసాగిస్తారని ఇక్కడ అన్ని రంగాల వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తమ కోరిక మేరకు గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రూ. 125కోట్లు కేటాయించినందుకు త్వరలో మంథని పట్టణ వ్యాపార వానిజ్య సంస్థల పక్షాన మంత్రి శ్రీధర్బాబుకు పౌరసన్మానం చేయనున్నామని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్బాబుకు మంథని వ్యాపారస్థులు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.

## మంథనిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**మంథని - ప్రభాతవార్త**



మంథని గోదావరినదిపై వంతెన నిర్మాణానికి ఐటీ మంత్రి శ్రీధర్బాబు కృషిమేరకు ప్రభుత్వం రూ.125కోట్లు కేటాయించటం పట్ల మంథని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 80రోజుల్లో చేసి చూపించిందని రాబోయే రోజుల్లో గజ్వేల్, సిరిసిల్లా, సిద్ధిపేట నియోజకవర్గాలు తలదన్నేలా తమ నాయకుడు మంత్రి శ్రీధర్బాబు అభివృద్ధి చేసి చూపిస్తాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్రెడ్డి, జిల్లా ప్రదానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంరాజశేఖర్, నాయకులు ఎరుకల ప్రవీణ్, సింగారపు కిష్టయ్య, ఎజాజ్, ఐసన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, యెల్లంకి వంశీ, గుండా రాజు, గణేష్, దొరగోర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్నాయకులు రాంరాజశేఖర్ జన్మదిన వేడుకలను ఆదివారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేక్ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుబాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్,



సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంరాజశేఖర్, నాయకులు ఎరుకల ప్రవీణ్, సింగారపు కిష్టయ్య, ఎజాజ్, ఐసన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, యెల్లంకి వంశీ, గుండా రాజు, గణేష్, దొరగోర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

కొత్తగూడెంలో సింగరేణికి సంబంధించిన 10.5 మెగవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ పాల్గొనగా వారితో కలిసి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

# రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం - కృష్ణానాయక్

- పార్లమెంట్ ఎన్నికల్లో తప్పదు తగిన శాస్తి

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ విమర్శించారు. గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు వందరోజులైనా కాలేదు అప్పుడే మామీద విమర్శలు చేస్తున్నారని పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు రైతుబంధు అందించే విషయంలో, ప్రస్తుతం వేసిన పంటలకు సాగు నీరందించే విషయంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన సొంత నియోజకవర్గానికి సాగునీరు,తాగునీరు అందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నాగార్జున సాగర్ జలాశయంలో 490 నీటిమట్టం ఉన్నప్పటికి చివరి భూములకు నీరందించి పంటలు కాపాడిన విషయం రైతులకు తెలుసన్నారు. ప్రస్తుతం సుమారు 518 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికి ఎడుమ కాలువకు నీరివ్వటం లేదన్నారు. సాగర్ నీటిని విడుదల చేయకుండా పంటలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రైతులను రాజు లాగా చూడాలన్న ధ్యేయంతో పనిచేసి చూపించారని తెలిపారు. కెసిఆర్ పాలనలో గ్రామాల్లో చెరువులు నీటితో నిండి కళకళలాడాయని, నాణ్యమైన విద్యుత్ అందించడమే కాకుండ రైతులకు పెట్టు బడి సాయాన్ని పట్టుదలతో అందించి రైతులకు నిరంతరం అండగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు రైతులకు పెట్టుబడి సాయం అందక, నాణ్యమైన విద్యుత్ లేక భూగర్భజలాలు అడుగంటి రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని ఆయన సారధ్యంలో తెలంగాణలో టన్నుల కొద్ది ధాన్యం పండించేవిధంగా చర్యలు తీసుకున్న ఏకైక నాయ కుడు కెసిఆర్ అని తెలిపారు. రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి లేకపోవడంతో ప్రజల అవసరాలకోసం పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేసి ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ కరెంటు సరఫరా చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నల్ల గొండ జిల్లా దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును నిర్మించిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందించాలని లేనిపక్షంలో వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తగిన విధంగా బుద్దిచెప్తారని ఆయన హెచ్చరించారు.

# ఇండస్ట్రీయల్ పార్క్‌కు భూసేకరణ నిలిపివేయాలని వినతి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త):



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 396, 418 సర్వే నెంబర్‌లోని అసైన్డ్, పట్టా భూములను ఇండస్ట్రీయల్ పార్క్‌కు అప్పగించవద్దని కోరుతూ ఆ గ్రామానికి చెందిన నాయకులు, పలువురు రైతులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎకరాకు రూ. 21లక్షలుఇస్తామని, భూములు తమకు అప్పగించాలని అధికారులు రైతులపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. భూములు సేకరణ జీవోను వెంటనే రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వెలిమినేడు గ్రామ పరిధిలో ఇప్పటికే ఉన్న రసాయన పరిశ్రమల నుండి విడుదలయ్యే వాయువుల నుండి తీవ్ర ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదర్కొంటున్నామని పేర్కొన్నారు. ఇండస్ట్రీయల్ పార్కు పేరున నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా చూడాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వీరేశం రైతుల పక్షాన ఉంటానని, ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి, సిఎం దృష్టికి తీసుకెళ్ళి భూసేకరణ నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, భూపోరాట సమితి అధ్యక్షులు అంశల సత్యనారాయణ, సామ రాంరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, అరూరి శివ, పోలగోని శివప్రసాద్, అరూరి వెంకటేశ్వర్లు, శ్రీశైలం ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటిస్థలాలు అందించాలి - సిపిఎం కార్యదర్శి యాకూబ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అందించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలం లోని మంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఎం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం 2016 సంవత్సరంలో సమగ్ర సర్వే చేసి రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఈనివేదిక ప్రకారం ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం, ఎస్సీ,ఎస్‌టిలకు ఇంటిస్థలంతో పాటు 6లక్షల రూపాయలను అందించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికి ఇంటిస్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చిందని ఆరు గ్యారంటీ పథకాల్లో ఇది కూడా అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి పది సంవత్సరాలు మోసం చేసిందని దీనిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్‌లా మోసం చేయకుండా ఇచ్చిన హామిని వెంటనే అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో బూర చిన్న ధరావత్ పంతులు, బానోతు లాలు, నిర్మల సైదమ్మ, లక్ష్మి, పద్మ, నాగయ్య,కోటియ, రావూరి మంగయ్య, భీమ్లా పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలానికి 2కోట్ల 50లక్షల నిధులు మంజూరు - ఎంపిపి పెండెం సుజాత

గరిడేపల్లి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



గరిడేపల్లి మండలానికి సిసి రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎరుకల వాడలో 20లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు మండలానికి ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు ఎంతో అవసరమైన రోడ్ల నిర్మాణా నికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్, పెండెం ముత్యాలు, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, కొలిపాక కృష్ణ, మేకపోతుల అఖిల్, మామిడి భాస్కర్, గుండు సైదులు, కొలిపాక వెంకన్న, మేకపోతుల నాగయ్య, పెండెం రమేష్, సతీష్, కాశయ్య, బండ వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, మేకపోతుల కొండలు, పిట్ట సైదులు, నవీన్, మచ్చ హుస్సేన్, కాశయ్య, సతీష్, హుస్సేన్ నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా స్వామి వారి గరుడ సేవ



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోప లాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి నిత్యకైంకర్యాలు, ఉదయం సాయంత్రం హోమము, బలిహరణం, సాయంకాలం గరుడ సేవను ఆలయ పురవీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి అమ్మ వార్లను సేవి ంచారు.దేవాలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి ల ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ట



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** చిట్యాల మండలం బొంగోనిగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణపతి, నంది, నవగ్రహాలు, జంట నాగులు, జగత్కారిణి విగ్రహాల ప్రతిష్టాపన ఆదివారం వైభవంగా జరిగింది. ఈసందర్బంగా గణపతి పూజ, స్వస్తి వాచనం, వాస్తుపూజ హోమంతో పాటు పలు పూజా కార్యక్రమాలు వేద పండితులు మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయంలో విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన దాతలు వెలిమినేటి నర్సిరెడ్డి, పన్నాల నీరజ మహేందర్‌రెడ్డి, వెలిమినేటి సబిత, వెలిమినేటి బుచ్చిరెడ్డి, కళమ్మ, బొబ్బల స్వర్ణలత, వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ పూజారులు ప్రభాకర్ శర్మ, రవిశర్మ, రాగిచేడు జయంత్ కుమార్ శర్మలను ఆలయ చైర్మన్ సామిడి సాయి కుమార్, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, సామిడి మోహన్‌రెడ్డి, ఏనుగు గోపాల్‌రెడ్డి సామ సత్తిరెడ్డి, తీగల శ్రీధర్ రెడ్డిలతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఎంపల్ల పద్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడిగా గణేష్ నియామకం

చండూరు,25ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం చండూరు డివిజన్ అధ్యక్షుడిగా కురుపాటి గణేష్ నియమితులయ్యారు.ఆదివారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సమావేశం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కురుపాటి గణేష్‌ను చండూరు డివిజన్ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. చండూరు మండల ,గ్రామ శాఖల పూర్తి స్థాయి కమిటీలను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి వెంకట్,కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

